శ్రీ రస్తు

# కవిసంశయవిచ్ఛేదము.

అడిదము సూరకవీంద్రకృతము.

శ్రీ పురిపండా. అప్పలస్వామిచే
పరిష్కృతము.

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.

1925

All Rights Reserved.

Printed at
HE "VAVILLA" PRESS,
MADRAS.—1925.

# అడిదము సూరకవి.

శ్రీమంతంబగు నీభరతఖండంబునందలి యాంధ్ర దేశంబు
నకు నవతంసప్రాయులైన మహాకవులు పెక్కురు గలరు. ఒక్కొక
రొక్కవిషయము నాంధ్రలోకంబునకుఁ బ్రత్యక్షంబు నొనరింపఁ
జేసి తమ యశశ్చంద్రికలచే భూభాగంబు నంతయు శాశ్వత
ముగఁ బ్రకాశింపఁజేయువారు. అట్టి మహానుభావులమాహా
త్మ్యంబుఁబట్టియే యిప్పటికిని భాష మేరదప్పక కట్టుబాటుగలిగి
చెన్నారుచున్నయది. మధ్యకాలపుఁ గవులలో నగ్రగణ్యుఁ డనఁ
దగి భాషకుఁ గొన్ని నియమములను గల్పించి యితరులకుఁ దెలి
యరాని కొన్ని యాంధ్రపదంబులను గూరిచి యొకగ్రంథము
మునుగ రచియించి సంశయములను వీడునట్టి విధంబుగఁ గొన్ని
మాత్రంబులను బలికి విచ్చలవిడి స్వభావోక్తులతో సుందరం
బుగ రసవంతముగఁ గవిత్వముఁ జెప్పెడు, నప్పేరిమి కెల్లరుఁ
దలయూఁచి మెచ్చునట్లుగ నొనరించిన కవివరేణ్యుఁడే అడిదము
సూరకవిచంద్రుఁడు.

శ్లో. ఆపయః కేవల కవయః కీరాస్స్యుః కేవలం ధీరాః,
వీరాః పండితకవయః తానవమంతాతు కేవలం గవయః.

అను ఉద్భటసాగరప్రోక్తంబగు గుణంబుల ననుసరించి
(కేవలకవు లనఁగాఁ బాండిత్యములేక కవిత్వము చెప్పునట్టివారు
మేఁకలనియుఁ, బాండిత్యము చక్కఁగఁ గలిగి కవిత్వధారలేని
వారయి తల్లబ్ధికై శ్రమపడువారు చిలుకలవంటివారనియుఁ,
బండితులై నిరాఘాటముగఁ గవితఁ జెప్పనేర్చుమహానుభావులు
వీరులనియు నట్టివారి నపహాసించు దుర్మార్గుఁడు వానరమువంటి

వాఁడు.) యిమ్మహాకవి పేరుఁడుగాని సామాన్యుఁడు కాఁడు. ఇతనిశక్తి యనల్పము. నిర్దుష్టమై, సహజగంభీరమృదుమధురపదవిలసితంబై యొప్పారు నీతనికవిత యెంతయు వర్ణింపఁదగినది. ఇతనిచరిత్రముఁ దెలియవలయునన్న విజయనగరరాజుల కథయుఁ దత్కాలపుస్థితిగతులును గొంతకొంతయైనఁ జదువక తీరదు. ఇమ్మహాకవి నియోగిబ్రాహ్మణుఁడు. అడిదము బాలభాస్కరుని తనూభవుఁడు. కవిజనరంజనము, కవిసంశయవిచ్ఛేదము, ఆంధ్రచంద్రాలోకము మున్నగుగ్రంథములందలి "శుద్ధాంధ్రరామాయణఘటనావైదుషీధురంధ రాడిదము బాలభాస్కర తనూభవ" యనుగద్యమువలన బాలభాస్కరునిపుత్త్రుఁడని నిశ్చయింపవలసియున్నది. ఇంతియగాక తన కవిసంశయవిచ్ఛేదములోఁగల ల్యప్సంధి కిచ్చిన యుదాహరణంబగు 'నిగిడిరువైపుల న్వెడల నేటయి నీటగు పీటికోట' యను చంపకమాలావృత్తపాదమువలన నీశుద్ధాంధ్రరామాయణకర్త బాలభాస్కరుఁడని తేలుచున్నది. అట్లయినను యీరామాయణము ప్రకృతముకనఁబడదు. మఱియు నీకవిచంద్రుఁడు కవిసంశయవిచ్ఛేదములోఁ దనతండ్రియగు బాలభాస్కరుని గుఱించి,

"చినలచ్చిమంత్రితనయుని, ననఘుని, మజ్జనకు భాస్కరామాత్యమణిన్,
గొనియాడెదశ్లాఘాలం, ఘనజాంఘికకవనధాటి గలిగిన మేటిన్"

అని వినుతించియున్నాఁడు. కాఁబట్టి యీతఁడు చినలచ్చిమంత్రికిఁ బౌత్త్రుఁడైనట్లు తెలియుచున్నది. ఇతఁడీకవిసంశయవిచ్ఛేదమునఁ దన్నుగుఱించి 'పుడమిగల రసికులెల్లఁ బొ, గడఁ గవిజనరంజనకృతిఁగావించితి నే, నడిదము సూరకవీంద్రుఁడ, మృడపదపంకజరిరంసుమృదుమానసుఁడన్' అని చెప్పుకొనియె. ఇతనికిఁ బరమేశ్వరభక్తి యత్యంతము. ఇతఁడు రచియించిన గ్రంథములు, చంద్ర

మతీపరిణయ మనునామాంతరముకల కవిజనరంజనము, రామ
లింగేశ్వరశతకము, ఆంధ్రనామశేషము, కవిసంశయవిచ్ఛేదము
అనునవి. ఇవియన్నియును రామచంద్రపురరామలింగేశ్వరునకే
యంకితముఁజేసినాఁడు. ఈగ్రంథములన్నియు మనోహరకవితా
యుతములే. ఒకొక్కపుస్తకమునందలి గుణగణములను వర్ణింపఁ
బూనుకొన్న నేండ్లును బూండ్లును బట్టును. గ్రంథంబు లన్నిం
టిలోఁ గవిజనరంజన మన్నపేరుతో వెలయు చంద్రమతీపరి
ణయము మూఁడాశ్వాసములుగల చిన్నప్రబంధమే యైనను
మిగుల లలితములగు పదములతోఁ గవిజనంబుల మనంబులను
రంజింపఁజేయుటకుఁ దగినదై ప్రబంధములలో నుత్తమోత్త
మంబయి యలరారుచున్న దనుటకు సందియం బేమియులేదు.
ఈవిషయ మీతఁడే 'పుడమిఁగల రసికు లెల్లఁ బొగడఁ గవి
జనరంజనకృతిఁ గావించితి' నని చెప్పియే యున్నాఁడు. పండిత
కవులు దీని గుణగణమహిమనుబట్టి పిల్లవసుచరిత్ర మియ్యది
యని యెల్లరు వాడుచున్నారు. 'మంచిమంచికల్పనలతోఁ
బొందికగ వ్రాయఁబడినది. ఇంక రామలింగేశశతకము లోక
మునంగల స్వభావంబులను వెలిఁబుచ్చుటలో దీనిని మించినది
లేదనియే చెప్పవచ్చు. వేణుగోపాలశతకమునందలి పద్యముల
కును దీనికిని గొన్నియెడల భేదములు పొడకట్టవు. కాని
యదియే యిదియని చెప్పసాహసింపరాదు. ఈపుస్తకము నీతుల
కాలవాలమై ముద్దులొలుకుపద్యములకు నిలయమైనది. ఇం
దన్నియుఁ గంఠపాఠము చేయఁదగినవియే యని తప్పక చెప్పుట
కన్న నింక నెక్కువమాట యొక్కటియును బొడకట్టదు. ఆంధ్ర
చంద్రాలోక మలంకారవిషయములను సుబోధముగ నెల్లర

కుపయుక్తముగునటుల వ్రాయఁబడినగ్రంథము. ఇక్కారణంబు వనే చంద్రాలోకంబునందు,

"బాలురకునైనఁ దెలియఁగా గాళిదాసు
ముసు రచించెఁ జంద్రాలోకమును ద్రిలింగ
భాషఁజేసితి నీకృపభవ్యముగను
దీనిఁ గరుణించి కైకొమ్ము దేవదేవ."

అనివ్రాసినాఁడు. కాళిదాసు చంద్రాలోకము వ్రాసినాఁడనివ్రాసెగాని, యవ్వాదము నావలకుఁ ద్రోచివైచి యాతని యాంధ్రీకరణముఁ గాంచిన నతనియుద్దేశము తెల్లంబు కాఁగలదు. ఆంధ్రనామశేషము విశేషములగు నాంధ్రపదంబులను దెలుపుటకై వ్రాయఁబడిన నిఘంటుగ్రంథము. పైడిపాటి లక్ష్మణకవికృతంబగు ఆంధ్రనామసంగ్రహము నందులేని యచ్చతెనుఁగుపదంబుల నేర్చి కూర్చి యోపికమెయి గ్రంథపరిశోధన మొనర్చి యీ మహాకవి యాంధ్రనామశేషమును రచించెనని చెప్పవలసియున్నది. దీనినే తనయాంధ్రనామశేషమున

"ఆంధ్రనామసంగ్రహమునందుఁ జెప్పని
కొన్ని తెలుఁగుమఱుఁగులన్ని కూర్చి
యాంధ్రనామశేష మనుపేరఁ జెప్పెద
దీనిఁ జిత్తగింపు దేవదేవ!

క. తెలుఁగుం గబ్బపుమర్మము, తెలుఁగుకవీంద్రులకుఁ దేటతెల్లముగాఁగన్
దెలియఁగ నడిదముసూరయ, చెలువారఁగనాంధ్రనామశేషముచెప్పెన్.

అని విశదీకరించియున్నవాఁడు. ఇంకఁ గవిసంశయవిచ్ఛేదముం గూర్చి యొకింత పరికింపవలసియున్నది. ఇయ్యది యన్వర్థసంజ్ఞ కలదియై కవుల యొక్క సంశయములను నివారించుటలోఁ వేరు

గాంచిన దని చెప్పియే తీరవలయును. ఈగ్రంథమును రచించు
టకుఁ గలకారణము నీమహానుభావుఁడే యిందు,

"గీ. ఆంధ్రమర్మంబుఁ దెలియంగ ననువుపడుట
ప్రకటసంస్కృతరచితసూత్రములచేత?
నవనిఁ బాణిని ఘటితసూత్రార్థసరణి
తెనుఁగుటీకలచేత సాధింప నగునె?

అని యిట్లు శ్లాఘాలంఘన జాంఘిక సుకవితామార్గనిరూపణ
హృదయుండనై'

క. కవిజనసంజీవినిలోఁ, దవిలినపద్ధతులు మఱి యితరలక్షణల
క్ష్యవినిర్దిష్టగతుల్ చెప్పవలయునని వేఱ యొక్కపద్ధతిచేతన్.

క. ప్రియమందఁగఁ గవులు కవిత్రయసుకవిత్వానుసరణిఁ దప్పక కవిసం
శయవిచ్ఛేదన మను నాహ్వాయ మిడిలక్షణ మొనర్తునార్యులు మెచ్చన్."

అని యివ్విధంబుగఁ దనయాశయంబుఁ దెలిపి దాని కనువగు
పడువునఁ జక్కఁగ లక్షణములను, లక్ష్యములను జెప్పి వాని
నెల్ల సమంజసముగఁ బొందింపఁజేసినాఁడు. తద్భవములను దెలు
పుటలో నీమహానుభావునిపరిశ్రమ మెంతయు వర్ణనాతీతము.
ఉదాహరణముల నెట్లొసంగినాఁడో పరికింపఁ దెలియును.
ఒక్కొక్కలక్షణమునకును నీతండు సామాన్యముగఁ గవిత్ర
యమువారి ప్రయోగములఁజూపుటకే శ్రమపడి సంపాదించి
యేర్చికూర్చినాఁడు. ఇతనిగ్రంథములనుబట్టి యీతఁడు గోదా
వరిమండలములోనివాఁ డయినట్లు తోఁచుచున్నాఁడే కాని
తద్విరచితములగు కృతితతులంబట్టి సమాలోచనము సేయఁగా
విజయనగరసంస్థాపనమున పూసపాటి విజయరామరాజుకాల
ములో నట నుండునటులఁ దెలియుచున్నది. విజయరామరాజు

లిరువురు విజయనగరసంస్థానములో నుండిరి. కాఁబట్టి యితఁడే రాజుకాలమున నున్నదియు నిర్ణయించుటకు వీలులేకున్నది. ఇతనికి రాజులన్న భయ మేమాత్రము లేదు. ఒకమాఱు వత్సవాయ తిమ్మజగపతి రాజ్యముచేయుకాలములోఁ బెద్దాపురమునఁ గొప్పసభ చేయుచుండఁగా తనప్రభువు వెంట నీకవియును నటకు వచ్చియుండి రాజులంగాంచి,

> "రాజు కళంకమూర్తి రతిరాజుశరీరవిహీనుఁ డంబికా
> రాజు దిగంబరుండు మృగరాజు గుహాంతరసీమవర్తి వి
> భ్రాజితపూసపాడ్విజయ రామనృపాలుఁడె రాజుగాక యీ
> రాజులు రాజులే భువితరాజులు గాక ధరాతలంబునన్."

అను నీపద్యమును జదివెనఁట. అపుడు రాజులందఱాకడపటి వాక్యమును దమ్ము గుఱించి చెప్పఁబడిన ట్లెంచుకొని కవినిరూక్షేక్షణముల నీక్షించుచు లేవఁబోఁగా నిమ్మహామహుఁడు జంకక యాపద్యమున కర్థమును జెప్పి యీరాజులనఁగాఁ బైపాదముల యందుఁ జెప్పఁబడినవారని తెలియఁజెప్పి వారిని శాంతాత్ములఁ గావించెనఁట. 'నందిని బందిని జేయుటకును, బందిని నందిని జేయుటకును దగినవాఁడుగదా కవి' యన్న నానుడిని సార్థకపఱచిన వాఁ డీతఁడని చెప్పవలసియున్నది. ఈవత్సవాయతిమ్మజగపతి మహారాజుగారు భర్తృహరిసుభాషితముల నాంధ్రీకరించిన ఏనుఁగు లక్ష్మణకవిగారి నాదరించినవారు. వీరు 1759 మొదలుకొని 1798 వఱకు రాజ్యముచేసిరి. ఈరాజుగారికాలములో నుండినవారు రెండవవిజయరామరాజుగారే గాని మొదటివారు కారు. ఈవిజయరామరాజుగారు రాజ్యమునకు వచ్చినదియును నప్పుడే. వీరు బాల్యముననే రాజ్యముచేయుటకు వచ్చినవారు. తిమ్మజగపతిరాజుగారి కేడుసంవత్సరములు. విజయరామరాజు

గారికిఁ బండ్రెండుసంవత్సరములు. మొదటి విజయరామరాజు గారు జగద్విదితమగు బొబ్బిలియుద్ధమున 1757-వ సంవత్సర ములో మృతినొందిరి. అక్కారణమున రెండవవిజయరామ రాజుగారిని నిజాము రాజమహేంద్రవరమునకు విచ్చేసిన సమ యమునఁ జూచి రాజ్యము నొసఁగి 1760-వ సంవత్సరములో రాజుగాఁ జేసె. అపుడే తిమ్మజగపతి రాజుగారును సింహాసనము నధిష్ఠించిరి. పెద్దాపురమునందలి సభ తర్వాత నిరువదిసంవత్సర ములు కనఁగా 1777-వ సంవత్సరమున దాదాఁపుగ నయియుండ వచ్చును. ఇక్కారణముననే మనయడిదము సూరకవిచంద్రుం డును 1780-వ సంవత్సరమువఱకు బ్రదికియుండవచ్చుననియు, నిదియునుంగాక యీకవి పెద్దవిజయరామరాజుగారికాలమున బాలుఁడయియుండవచ్చుననియుఁ జరిత్రకారులయభిప్రాయము. ఈవిషయమంతయుఁ జరిత్రతత్త్వజ్ఞుల యధీనమయియుండుఁ గావున నిది వదలితిని. ఇతనికాలమున నాసంస్థానములందుఁ బెక్కుకలఁతలు సంభవించుచుఁ దత్పాలకులు కుట్రలచేత రాజ్య ములఁ గోలుపోవుచుఁ బ్రజలు పెక్కుకష్టములకుఁ బాలుపడ వలసినవారుగ నుండుట తటస్థించెను. అప్పు డధికారిగనుండిన సీతారామరాజనువారు తురకదొరలు మసీదులకిచ్చిన మాన్య ములను, బూర్వరాజులు బ్రాహ్మణులకు ధారవోసిన క్షేత్ర పాత్రములను లాగుకొని ప్రజలను మిగుల సంక్షోభ మొందిం చుచుండిరి. ఇట్టిబెట్టిదపుఁజెయ్దములే యీయడిదము సూరయ కవి చంద్రముని రామలింగేశశతకమును రచియించునట్లుచేసి నవి. ఇందలిపద్యములన్నియు హృద్యములై యాబాలగోపా లము సంవేద్యమై యలరారుచున్నవి. ఈకవికిఁ దత్కాలపుఁ

ప్రభువులయెడ నెట్టియుద్దేశముండినదియు నీక్రిందిపద్యములను జదివినఁ దేటతెల్లమగు.

సీ. మాన్యంబులియ్య సమర్థుఁ డొక్కఁడు లేడు
మాన్యము ల్చెఱుప సామంతు లంద
ఱెండినయూళ్లగో డెఱిఁగింపఁ డెవ్వఁడు
పండినయూళ్లకుఁ బ్రభువు లంద
ఱితఁడు పేదయటంచు నెఱిఁగింపఁ డెవ్వఁడుఁ
గలవారి సిరులెన్నఁ గలరు దొరలు
తనయాలిచీఁకటి తప్పెన్నఁ డెవ్వఁడు
పరకాంత ఱంకెన్నఁ బెద్ద లంద
తే. ఱిట్టిమష్టుల కధికారమిచ్చినట్టి
రాజుననవలెఁ గాక దుర్జయుల ననఁగ
నేమి పనియున్నదిఁక సత్కవీంద్రులకును
రామలింగేశ రామచంద్రపురవాస.

సీ. పదుగురు కోఁతివెంబడి సంచరింపరే వాహకుల్ లేరె శవంబునకును
గంగిరెద్దుకులేవె ఘనతూర్యరావముల్ కన్న గల్గదె వారకామినులకుఁ
బులి గోవుఁజంపి నక్కలను బోషింపదే స్థూలకాయములేదె దున్నలకును
బుష్పివంటికిలేదె పుట్టంబుఁ జుట్టుట వేణుధరుండెద్దు వెంటరాఁడె
తే. న్యాయపద్ధతి నడుపని యవనిపతికి
నెన్నిచిహ్నలుగలిగిన నెందుకొఱకు
నంత్యమునఁ బాడవలయు నా యయ్యసుఖము
రామలింగేశ రామచంద్రపురవాస.

ఇట్లు తత్కాలప్రభువులను గుఱించి యెన్ని యేనిపద్యముల రామలింగేశశతకమునఁ బొందుపఱచియున్నాఁడు.

ఇతఁడు మహామహిమాన్వితుఁడని యాతని ఘనకార్యములే ప్రజలముఖముల వాకొనఁబడుచున్నవి. ఇతనివిచిత్రచరి

త్రముఁ గాంచ నెంతయు నబ్బురమగు. కవి యొక్క సామర్థ్య మేరికైనఁ గలుగునా యన్న యూహ మనంబునకుఁ దోఁపకమానదు. ఈసూరకవికి రేవయను గ్రామమునందుఁ జెఱువుగట్టు క్రింద నొకమాన్యముకలదఁట. ఈ గ్రామమును రేగయనియు వాడుదురు. ఆ గ్రామమును గుత్తకుఁబుచ్చుకొన్న దంతులూరి యన్నమరాజను 'నాతఁడు కవి యొక్క మాన్యమునకు నీరుపెట్టుకొననియ్యఁడయ్యెనఁట. అంతట నీయడిదము సూరకవి ప్రభువు కడకేగి మొఱపెట్టుకొనియుఁ గార్యసాఫల్యము నందఁజాలక కట్టకడపటి కా చెఱువులో నిలుచుండి నాలుగుసీసపద్యములను గంగాభవానిపైఁ జెప్పఁగాఁ జెఱువునకు నాలుగువైపులను గండ్లుపడి నీరాతనిపొలముమీఁదఁ బాఱి చెఱువు వట్టిదయ్యెననియుఁ జెప్పుదురు. ఇది నిక్కమైనదయియే యుండవచ్చును. ఇట్టిశక్తి కవితాపట్టభద్రులకుఁ దప్పక కలదు. ఆపద్యముల నుదాహరించుచున్నాను.

సీ. బ్రహ్మాండభాండసంపత్తి కుక్షినిగల్గు పద్మనాభుని పదాబ్జమునఁ బుట్టి
సకలరత్నాకరస్థానమై యొప్పారు నంబుధీశుని చరణంబుఁ ద్రొక్కి
పరమతత్త్వజ్ఞుఁడై పరగుశంతనుమహీరమణు వామాంకభాగమునఁ జేరి
యఖిలలోకారాధ్యుఁడై మించి విహరించు శివుజటాజూటాగ్రసీమ నిలిచి
తే. తనరు నీవంటిధన్య కుత్తమముగాదు, పూసపాటిమహాస్థానభూమియందుఁ
గాలుపెట్టంగ నోడుఁ జండాలుఁడైనఁ, గదలుమిటమాని దివిజగంగాభవాని.

సీ. భావింప నిలువెల్ల భంగంబులే కాని
భంగము ల్తాలఁగు టెప్పటికిలేదు
తిరుగుచో శంకర తిరుగుడింతియ కాని
తిన్నఁగాఁ దిరుగుట యెన్నఁ డెఱుఁగ
మొనసి రేయిపగల్లు మొఱయుచుండుటె కాని
మొఱయ సూరకయుంట యెఱుఁగ మెపుడు

పాలకల్మి నిరోసి పల్చనగుటె కాని
పలుచనిగతిమాని మెలఁగుటెఱుఁగ

తే. మనుచు నీలోననీవైన యపగుణంబు, లరసి లజ్జించి దివినుండ కరుగుదెంచి
నిలువునీరై ననీవిందు నిలిచితోకో, కదలు మిటమాని దివిజగంగాభవాని!

సీ. ఆదిభిక్షుండీతఁడని రోసి విడియూకు గొనివచ్చియిటనిల్వఁ గోరితోకో!
జగడాలచీలివై సవతితోఁ బోరాడి వీగివచ్చియిచట డాఁగితోకో?
నిర్జరాంగనలెల్ల నీఱంకువెలిపుచ్చ దూబవై యిచ్చోట దూఱితోకో!
బీదబాపలఁ గష్టపెట్టుటకై మిన్ను దొలఁగియిచ్చోటను నిలిచితోకో!

తే. వలదు ద్విజభూమిఁ గాపిల్లు వరుసగాదు
రవ్వ నీకేల తగదంబు రాశికరుగు
నాఁతియతఁడె కాఁడటె పిన్ననాఁటిమగఁడు
కదలుమిట మాని దివిజగంగాభవాని.

సీ. కృతకాద్రులాయెనా కీలోగ్రఫణిఫణానేకఫూత్కారవల్మీకచయము?
విరిదోఁటలాయెనా కటుకంటకకంటకాంకురవిస్ఫురితాగచయము
పువుఁబొన్పులాయెనా నవమంజులశ్వేత లవణాలవాలమౌ చవిటినేల?
బొమ్మరిండ్లాయెనా భూరిభేకాండజాధారమై తనరు కేదారచయము!

తే. నీకు విహరింపవసతులై నిప్పటిలెనె?
చిన్నపొలములు, బ్రాహ్మణక్షేత్రమునకు
ఘాతుకత్వంబుచేయు ముష్కరులు గలరె?
కదలు మిట మాని దివిజగంగాభవాని.

ఈపద్యములనువిని గంగ నిలువక యటనుండి తరలియే యుండును. ఇంతియగాక యీసూరకవి శాపోక్తులు వేములవాడ భీమనకవివలె గుఱిదప్పక తాఁకునవియై యుండినవి యని లోకప్రసిద్ధము.

'సూరకవి తిట్టు కంసాలి సుత్తెపెట్టు' అను సామెతగా వాడుదురు. గంగ నింకఁజేసిన మహానుభావుఁ డింక నెద్ది యొనరింపఁజాలఁడు. ఇంతియకాక యీకవిపుంగవుఁడు తత్కాలకవు

లతోఁజేసిన వాగ్వాదములు విచిత్రపుఁగథలు పెక్కులుగలవు. అవియన్నియు ననవసరములని వదలఁబడినవి. కవిత్వమునుగుఱించి యుదాహరణమిచ్చుటకంటె నాతనికృతులింపుమీఱఁ జదివి యానందింపుఁ డనుటయే చాలును. ఈమహామహునివంశము వారిప్పటికిని విశాఖపట్టణమండలమున నున్నారు. గ్రంథవిస్తరభీతి నీతనిచరిత్రమింతకంటెఁ బెంచి వ్రాయునంతటివాఁడనుగాను. ఇమ్మహామహుని గ్రంథములందుఁగల భక్తిచే నియ్యది సంగ్రహముగ వ్రాసితి. అనవరత మీతనిజగదుపకృతిఁ గావించు కృతుల మతినిడిన జనవితతి సతతమతిశయమగు కీర్తిగడియింపఁ గలదనుటకంటె నెక్కుడుగఁ జెప్పుటకు నాశక్తి చాలదు. కాలనిర్ణయము చేయుటలోఁ బూర్వపుఁగవులింటిపేరూరిపేరువాఁకిలిపేరు వీధిపేరు తానున్నయింటివారిపేరు మిత్రులపేరు శత్రువులపేరు వత్సరముపేరు పేర్కొననివారగుటఁబట్టియు, జనంబుల కంకితమిచ్చుట వారిని నుతించుట యనువుగానిదని వదలి భగవంతునకే యర్పణముఁజేయువారగుటంబట్టియు, సామర్థ్యమే వారికిఁ జాలదు. ఇట్టులున్నను నెద్దియేని యొకకారణంబుం బురస్కరించుకొని తమకుఁ గీర్తిరావలయునని యొకరును, దమకు యశంబాపాదింపఁజేసికొనవలయునని కొందఱు శుష్కకలహంబు లొనరించుచుండుట పండితమండలికి స్వదేశపక్షపాతంబుపై నెక్కొన్నస్వభావము. ఇట్టులని వారినిదూఱుట గాదు. ఆంధ్రావని నెందుండినను యశశ్చంద్రికల నాంధ్రలోకంబునకు వెదఁజల్లినవాఁడనుకొనిన నిర్వాదమగు సిద్ధాంతంబగు. వెనుకఁబడియున్న దేశమున నున్నవాఁడనినంతనే యున్నకీర్తికి లోటుగలుగదు. ముందంజవేయుచున్న దేశమువాఁ డనినఁ గీర్తి వృద్ధినొందఁబోదు. నిక్కంబెఱింగి యున్నదున్నట్లు చెప్పఁ

బూనిన నదియే నిరంతరకీర్తికిఁ దావలంబగు. మహాత్ములజన్మంబులును నదీజన్మంబులును నిచట యని నిర్ధారణ చేయనేరికిఁగాదని పారాశర్యుండే వక్కాణించె. ఇట్టివాదంబులవాని దేశమున కంతటికిని గీర్తిదెచ్చునట్టి వర్తనమునునుటయే శ్రేయస్కరంబనియే కాంబోలు సూరకవిచంద్రుండు భగవంతునకుఁ గృతితతుల నర్పణంబు సేసి యిప్పటికిని శాశ్వతకీర్తి కాయంబునఁ దేజరిల్లుచు నాంధ్రులమనస్సీమల వాసం బొనరించుచున్న వాఁడు. ఇట్టికవివతంసునిగన్న తల్లి భాగ్యమే భాగ్యము. పుణ్యమే పుణ్యము. ఈచరిత్రంబును వ్రాసియిమ్మని భాషాపోషకులును నిరంతరవిద్యావినోదులును మదీయహితాకాంక్షులును నగు బ్రహ్మశ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగా రాజ్ఞాపించిరి. తదానతిమెయినే వ్రాయుట కనర్హుండయ్యు నానేర్చినకొలంది వ్రాసితి. నెఱసులున్న మన్నింతురుగాక!

కడప.
3-8-1925.

ఇట్లు విన్నవించు,
కావ్యపురాణతీర్థ
జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మ.
ఆంధ్రపండితుఁడు, మునిసిపల్ హైస్కూలు, కడప.

# విషయసూచిక.

## ప్రథమతరంగము.


| విషయము. | | పుట. |
|---|---|---|
| 1 ఇష్టదేవతాస్తుతి | ... | 5 |
| 2 గ్రంథరచనాహేతువు | ... | 6 |
| 3 ఏవకారార్థమునఁ గలుగు భేదములు | ... | ,, |
| 4 ల్యప్పుపైవచ్చు నిత్యసంధి | ... | 8 |
| 5 ఆంధ్రపదములపైవచ్చు ఇకారసంధి | ... | 10 |
| 6 కర్మధారయసమాసమున ఆంధ్రసంస్కృతపదముల కూడిక | | 12 |
| 7 ఆగు నను క్రియతో నామవాచకములు చేరుట-చేరకుండుట | | 14 |
| 8 తొడిగి యను శబ్దభేదములు | ... | 16 |
| 9 జగము—తద్భేదములు | ... | 17 |
| 10 అని యనునపుడు గలుగురూపములు | ... | 19 |
| 11 ఉత్తమపురుషంబున మాఱ్కొనుశబ్దము మారుట | ... | 20 |
| 12 హలంతములఁ బలుకువిధము | ... | 21 |
| 13 డక్కు-డక్కు | ... | 23 |
| 14 నాటఁగా-నాడఁగా | ... | 24 |
| 15 జాత్యేకవచనములు-తద్భేదములు | ... | 25 |
| 16 భూతార్థకదేవమానక్రియాపదములందలి మార్పులు | ... | 26 |
| 17 సప్తమీవిభక్తి నగాగమమునకు | ... | 27 |
| 18 కర్మధారయమున నూదిపలుకుట | ... | 28 |
| 19 ప్రతిఘటించు-ఇంచుగాగమభేదము | ... | ,, |

| విషయము. | | పుట. |
|---|---|---|
| 20 సంతోషశబ్దము | ... | 29 |
| 21 కొని యనునపుడు పూర్వశబ్దముల కిత్త్వైకత్వములు | ... | ,, |
| 22 బహువచనములకు ఏకవచనవిశేషణము | ... | 30 |
| 23 క్రియలలో మూఁడవయక్షరమగు 'వు' మార్పు | ... | 31 |
| 24 ఏ, ఐ-వీనియర్థములు | ... | 32 |
| 25 కర్మధారయోకారమునకు నుగాగమము రాకుండుట | ... | ,, |
| 26 షష్ఠీవిభక్తియందలి యూకారసంధి | ... | 33 |
| 27 నకారాంతక్రియాపదములమీఁద సంధి | ... | ,, |
| 28 ఆలిగాగమము | ... | ,, |
| 29 అవగాగమము | ... | 35 |
| 30 ఋ, రేఫమగుట | ... | ,, |


## ద్వితీయతరంగము.


| | | |
|---|---|---|
| 31 రేఫశకటరేఫల నిర్ణయము | ... | 37 |
| 32 శకటరేఫపద్యములు | ... | ,, |
| 33 శకటరేఫప్రయోగములు, నన్నయభట్టు | ... | 38 |
| 34 ,, ఎఱ్ఱాప్రగడ | ... | 43 |
| 35 ,, తిక్కనసోమయాజి | ... | 46 |
| 36 లఘురేఫముల కుదాహరణములు | ... | 50 |
| 37 సప్తమీవిభక్తిభేదములు | ... | 52 |
| 38 సేవింత్రు | ... | 53 |
| 39 ఆకారాంత, హలంతశబ్దములు ప్రథమావిభక్తి నుండవలసినరీతి | | 53 |
| 40 ఆంధ్రవిభక్తులతోనుండు సమాసములు | ... | 54 |
| 41 ముత్వము డుత్వమగుట (ప్రథమావిభక్తి) | ... | ,, |

| విషయము. | | పుట. |
|---|---|---|
| 42 ఎల్లిదము-ఏలిదము | ... | 56 |
| 43 శత్రర్థకచువర్ణసంధి | ... | 57 |
| 44 అనక, నాక, మొదలగు భేదములు | ... | ,, |
| 45 కలవారు-కలారు, మొదలగునవి | ... | ,, |
| 46 చిగిరిచె-చిగిరించె, మున్నగునవి | ... | 59 |
| 47 మాత్రము-మాత్ర ,, | ... | ,, |
| 48 పాఱుఁడు, పాఱువాఁడు | ... | 60 |

## తృతీయతరంగము.

| | | |
|---|---|---|
| 49 తద్భవలక్షణములు | ... | 61 |
| 50 తద్భేదములు | ... | 62 |
| 51 ఉదాహరణములు | ... | 64 |

---

## పొరపాటు.

24-వ పుట 19-వ పంక్తి "క్రీడినారసంబులు కడునాడమాయ్యె ఖిల్లుఁడింతైన మదిని ఖీలిల్లఁ దనఁగ." అని సవరించుకొనవలయును.

# మనవి.

ఆంధ్రప్రపంచమున నడిచము సూరకవిశేఖరు నెఱుంగ నివా రరుదు. ఈతనిచే రచియింపఁబడిన యీకవిసంశయవి చ్ఛేద మనులక్షణగ్రంథ మాంధ్రకవీంద్రుల కత్యంతోపయోగ కర మైనది. ఛందోగ్రంథముల నభ్యసించినను తీరని కొన్నిసం శయములను దమకుఁ దామే తీర్చుకొనుట కీగ్రంథ మెంతయు సహాయకారి యనునది నిర్వివాదాంశము. ఇట్లమితోపయోగ కరమై కవిశిరోమణియగు సూరనార్యునిచే రచింపఁబడిన యీ యమూల్యగ్రంథరత్న మేలొకో నేఁడు ప్రచారమున నంతగాఁ గానరాకున్న యది !

ఈగ్రంథమును నేను మిత్రు లొకరివలన తాళపత్ర ప్రతి నొకదాని సంపాదింపఁగలిగితిని. అద్దానినెత్తి వ్రాయు చుండఁగా పార్వతీపురమునందలి హైమవతీగ్రంథాలయమునం దొకముద్రితజీర్ణప్రతి గాంచగలిగితిని. అయ్యది యద్దాని ప్రకా శకులచే నాలుగైదుప్రతులచే పరిష్కరింపఁబడినట్లు గానవచ్చె డిని. నేనా రెండుప్రతులను నాయోపికకొలంది పరిశీలించినాఁ డను. ఉదాహరణరూపముగ నొసంగిన పద్యములయందు చాల వరకు పాఠాంతరములుగలవు. కాని నేను వానినెల్ల నుదాహ రింపఁ బూనుకొనలేదు. మాతృకయందు గన్పట్టిన స్వల్పదోషం బులఁ గొన్నిఁటిని నాశక్త్యనుసారముగ నచ్చుటచ్చుట సరిజేయ సాహసించితిని. నాప్రయత్నము పూర్ణముగ నెరవేరిన దని నా కేమాత్రమును నమ్మకములేదు. పండితబృందము సాహసమును మన్నించెదరుగాక యని వేఁడెదను.

నా కీగ్రంథమందుఁగల గాఢాభిమానముచే నెట్లయిన దీని నాంధ్రలోకమున విస్తరింపఁజేయఁ దలంచి సుమా రఱువది యాఱువత్సరములై యెడతెగని భాషాసేవ నొనర్చుచు లెక్కలేని గ్రంథరత్నముల నాంధ్రుల కందిచ్చుచు ప్రశంసనీయులగు శ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండుసన్స్‌వారి కియ్యది నేసంపాదించిన తెఱం గెఱింగించి యిద్దానిఁ బ్రకటింపఁ బ్రార్థింపఁగా వారు దయతో సమ్మతించినందున వందనము లర్పించుచు నిది వారికి వ్రాసియంపితిని. వీ రింక నిట్లే చిరకాల మాంధ్రభాషా వధూటికిఁ బరిచర్య యొనర్చుచు నాంధ్రతనూజులకృతజ్ఞతకుఁ బాత్రు లగునట్లు పరాత్పరుఁ డనుగ్రహించుఁగాత!

మకాం. మరడాము.
విశాఖపట్నముజిల్లా
24-7-25.

ఇట్లు సర్వజనవిధేయుఁడు
పురిపండా. అప్పలస్వామి,
సాలూరు.

శ్రీ రస్తు.

# కవిసంశయవిచ్ఛేదము.

## ప్రథమతరంగము.

---

క. శ్రీమదుమాశంభులకు ర
మా మురవైరులకు వాక్కమలసూతులకున్
చేమోడ్చి వినాయక పద
తామరసంబులకు నెఱఁగి తవిలిన వేడ్కన్. 1

క వాల్మీకి వ్యాసులకును
నే ల్మొగిడిచి నన్నపార్యుఁ గీర్తించి కవీం
ద్రు ల్మెచ్చఁ గవితఁ గూర్చు న
కల్మషుని దిక్కయజ్వఁ గణుతించి తగన్. 2

క. చినలచ్చిమంత్రితనయుని
ననఘుని మజ్జనకు భాస్కరామాత్యమణిన్
గొనియాడెద శ్లాఘాలం
ఘనజాంఘికకవనధాటి గలిగినమేటిన్. 3

క. పుడమిగల రసికు లెల్లఁ బొ
గడఁ గవిజనరంజనకృతిఁ గావించితి నే

నడిదము సూరకవీంద్రుఁడ
మృడపదపంకజరిరంసు మృదుమానసుఁడన్. ౪

గీ. ఆంధ్రమర్మంబుఁ దెలియంగ ననువుపడునె
ప్రకటసంస్కృతరచితసూత్రముల చేత
నవని బాణిని ఘటితసూత్రార్థసరణి
తెనుఁగుటీకల చేత సాధింప నగునె. ౫

వ. అని యిట్లు శ్లాఘాలంఘనజాంఘికసుకవితామర్మనిరూపణ
హృదయుండ నై. ౬

క. కవిజనసంజీవనిలోఁ
దవిలినపద్ధతులు మఱి యితరలక్షణల
క్ష్యవినిర్దిష్టగతుల్ చె
ప్పవలయు నని వేఱ యొక్కపద్ధతి చేతన్. ౭

క. ప్రియ మందఁగఁ గవులు కవి
త్రయసుకవిత్వానుసరణిఁ దప్పక కవిసం
శయవిచ్ఛేదన మను నా
హ్వయ మిడి లక్షణ మొనర్తు నార్యులు మెచ్చన్. ౮

౧. లక్షణము.

గీ. ఏవకారార్థసంప్రాప్తి హేత్వకార
మెనసి యుం డుంట కొల్వరే ననెడుచోట
నిడఁగవచ్చును గొల్వరయేని యనుచు
భానుశతకోటి సంకాశ పార్వతీశ.

ఆదిపర్వము - శబ్దానుశాసనుఁడు

గీ. ఇంక నెన్నఁడు రక్కసు లిద్ధరాత్మ
నల్లు మనుజులఁ దినకుండు నదియ మనుజ
భక్షణముఁ జేసితిరయేని బకుని యట్ల
చత్తురని రక్కసుల కెల్ల చాఁటు వినఁగ. 10

అరణ్యపర్వశేషము - ఎఱ్ఱాప్రెగడ.

క. నాదైన యాశ్రితత్వము
నీ దగుచిత్తమునఁ గలిమి నియతమ యేనిన్
సాదరఫణితుల నన్నవ
సాదితసమ్మోదుఁగాఁ బ్రసాదింపు దయన్. 11

ఉద్యోగపర్వము - ఉభయకవిమిత్రుఁడు.

చ. అది సభయే ప్రియం బెసఁగ నార్యులు నిల్వరయేని నార్యులే
మదిఁ దలఁపంగ వారలు సమంచితధర్మము బల్కరేని న
ట్టిదియును ధర్మమేతగ ఘటించిన నిక్కము లేనిదేని దాఁ
బదిలపు నిక్కమే యొకనెపం బిడు చొప్పగునేని భూవరా.

నైషధము - శ్రీనాథుఁడు.

గీ. అవలసంబంధవాంఛ నా కగునయేని
యనలసంబంధవాంఛ నా కగును నూవె
చాలు సందేహవక్త్రభాషణము లింక
దరుణచక్రాంగపాథఃపతంగశక్ర. (ఆ. ౨. ప. ౭౧.) 18

కవులమతము.

చ. వయసునఁ జిన్నవాఁడ నభివంద్యుఁడ నౌదు నె యీతు నంచు
సం,శయ మొనరించె దేని మునిసత్తమ కార్యములందు నా
గమా, ధ్యయనములందు మంత్రములయందు గరిష్ఠుఁడ య్యేని
పెద్దని, శ్చయ మిది వానియం దఖిలసన్నుతమైన సువిద్య
గల్గుటన్. 14

౨ లక్షణము.

గీ. ఇడఁగ వచ్చును వ్యష్టిపై నిత్యసంధి
మాత్ర మొక్కొక్కచోటను మట్టువీఱు
*గొలుతు నఘ మడంపఁ గో రిందుశేఖరు
నన్న యట్లు కవిజనానుమతిని. 15

ప్రయోగము, ఉద్యోగపర్వము-తిక్కన.

క. ఇతఁడు మదీయపురోహితుఁ
డితనికిఁ దగ నెల్లపనులు నెఱిఁగిం చిపుడే
ధృతరాష్ట్రకడకుఁ బనిచెద
చతురవచనరచనఁ గలిపి సంప్రీతి మెయిన్. 16

విరాటపర్వము-తిక్కన.

క. నమ్ముము నైదువు మోపగుఁ
జమ్మి వెసం బ్రాఁకి విడిచి చాపము నా కం

* ఈపద్యమునందు నేలకో క్రిందిచరణద్వయము ఆటవెలఁదిని బోలి యున్నది. పార్వతీపురముప్రతియందును నిట్లే గలదు.

దిమ్మనుడు సేయునది లే
కమ్ముగ్గుం డమ్మహీజ మలసత నెక్కెన్. 17

రాఘవపాండవీయము-పింగళిసూరన్న.

చ. విను పలుమాట లేల యల వేలుపుమూఁకలలోన నేనియు
న్నొనుకకు వీఁగఁ బోఁడు కొకవీరుఁడు సైఁపఁ గలాఁడె యల్కఁ
జూపి నకులుఁ డించుకంత సమపేక్షితసంగరకేళినై విగు
డ్చిన ఘనఘోరసాయకవిజృంభణ మన్యుల కోర్వ నెట్లగున్.
(ఆ. ౨. ప. ౭౫.)

నైషధము-శ్రీనాథుఁడు.

సీ. కేళిలీలాగేహకుడ్యభాగంబుల
వ్రాయుదు రమ్మహీశ్వరునిమూర్తి
వ్రాసి కన్యాత్వగౌరవము వీసర వోవ
దర్శింతు రనురాగతరళదృష్టి
దర్శించి యతని కేఁ దగుదునో తగనొ యం
చించు కించుక సంశయింతు రాత్మ (ఆ. ౧. ప. ౬౮.)

ఆముక్తమాల్యద-శ్రీకృష్ణదేవరాయలు.

సీ. తమ సేఁగిఁ జెప్ప లో దయమీఱ విని చీరఁ
జిం చిచ్చువారి దీవించువారు (ఆ. ౬. ప. ౮౫)

విజయవిలాసము-చేమకూరవేంకటకవి.

ఉ. ఇచ్చునెడ న్పదార్థ మడి గిచ్చునొ తా దయసేయఁ గాదన
న్వచ్చునొ. (ఆ. ౧. ప. ౫౯.)

చ. అదలిచి నిల్ప వారిఁ గని యంతకకింకరు లెవ్వరయ్య మీ
రిదె జమునాజ్ఞఁ ద్రోచితిరి యెక్కడనుం డిట వచ్చినారు.

షద్దాంధ్రరామాయణము-ఆడిదము భాస్కరుఁడు.

చ. ..........................................డాల్
నిగి డిరువైపుల న్వ్రేడల నేటయి నీ టగు వీటికోట. 23

3 లక్షణము.

ఆ. ఆంధ్రపదముమీఁద నచ్చుఁ గూర్చిర యేని
గలిసియుండు నొకెడఁ గలయకుండుఁ
గొమ్ము గల్గు హ ల్లొకఁడు దక్క నానతి
యిచ్చి రనఁగ నాన తిచ్చి రనఁగ. 24

ప్రయోగము, ఆదిపర్వము-వాగనుశాసనుఁడు.

క. ధరణీసురవిరహిత మగు
నరణ్యదేశంబు నాకు నానతి యిం డి
త్తరుశాఖ విడువ వలయును
కరము నిరోధమగు ననినఁ గశ్యపుఁ డనియెన్. (ఆ.౨.) 25

అరణ్యపర్వశేషము-శంభుదాసుఁడు.

క. అనిన విని సూతసూనుఁడు
వినయంబున నిట్టు లనియె విప్రాకారం
బున వచ్చినవేల్పవు నీ
వనఘా యెవ్వఁడవు నాకు నానతి యీవే. (ఆ. ౭.) 26

ఆముక్తమాల్యద-రాయలు.

క. దేవా యి ట్లనియానతి
యీ వలదే. (ఆ. ౪. ప. ౬౭.) 27

విరాటపర్వము-ఉభయకవిమిత్రుఁడు.

సీ. గీతపాదము. యెలమి ని ట్లనియానతి యిచ్చెనాకు. (ఆ. ౧.)

కళాపూర్ణోదయము-పింగళిసూరన్న.

క. ఓయనఘ! దేవుఁడవో యో
గాయతకపిలాదిసిద్ధులందు నొకఁడవో
నీయనుభావం బద్భుత
మై యున్నది నామ మెద్ది యానతి యీవే. (ఆ. ౨.ప.౫౪.)

విజయవిలాసము-చేమకూరవేంకటకవి.

ఉ. ఆనతి యిచ్చెనా యది శిలాక్షర మెవ్వని నేని మెచ్చెనా
వానిఁ గృతార్థుఁ జేయు. (ఆ. ౧. ప. ౫౪.) 30

వ. ఇటువలెనే, చీఁకటిల్లు-చీఁకటియిల్లు,కొండంత-కొండయంత, ఊరకుండి-ఊరకయుండి, ఒక్కెడ-ఒక్కయెడ, ఒక్కుమ్మడి-ఒక్కయుమ్మడి, మేనత్త-మేనయత్త, కమ్మచ్చు-కమ్మయచ్చు, అని యిరుదెఱంగులఁ బ్రయోగించునది. కొమ్ము గలహల్లు దక్క ననఁగా నిట్టూర్పు, కట్టాఁకలి, పట్టంచు, మందాకు, ముద్దాడి, నూరంచులవాలు, ఈరేడు, పోరుట, ఇట్టివి కొమ్ము గలుగుహల్లులు, వీనిమీఁద నచ్చు గలిసియుండును గాని కలియ కుండదు. 31

౪ లక్షణము.

ఆ. కర్మధారయంబు గావించుతఱి నకా
రాంత మైనయట్టి యాంధ్రపదము
సంస్కృతంబుతోడ సంధిసేయఁగ వచ్చు
చిఱుతశశి ధరించె శివుఁ డనంగ. 32

ప్రయోగము, అరణ్యపర్వము-శబ్దానుశాసనుఁడు.

ఉ. ..............................యే నెఱుంగనా
యన్నువబ్రహ్మచారిముఖమంబురుహారిసమంబు చూడఁగన్.
(ఆ. 3.)

ఉద్యోగపర్వము-సోమయాజి.

చ. యుగముల నెల్లెడం దురితసంతమసంబు లడంపఁగోరి బో
ల్పుగఁ బరమేష్ఠి నిల్పిన వెలుంగు మహీసురు లిట్టివారికిం
దగవు వలిర్ప సత్పురుషదత్తము లై తగుజీవితంబు లెం
తగుమతులైనమార్తురెపదంపడియాయువుశ్రీయునొల్లరే.

నైషధము-శ్రీనాథుఁడు.

గీ. లలన లజ్జాసరిద్దుర్గలంఘనమున
రాజహృదయంబుఁ జొచ్చిన క్రమముఁ జూచి
తరుణి మారంభపరికల్పితంబులైన
వలుఁదకుచకుంభముల ప్రభావమునఁ జూపె. (ఆ.౧.ప.౮3.)

ఆముక్తమాల్యద-రాయలు.

సీ-గీతపాదము. పైఱుపురాలిగృహశ్రీలఁ బెండ్లియాడ.(ఆ.౧.౫3)

కవికర్ణరసాయనము - [1]సంకుసాల నృసింహకవి.

సీ- గీతపాదము. అంగనామణిసవిక్రొత్తసంగమంబున. (ఆ. 3. ౨౧౨)

రాఘవపాండవీయము-పింగళిసూరన్న.

చ. అనయము మ్రోల నేకతమ పార్థగతిం దనచిన్ని రామచం
ద్రునినగుమోముదామరసిరుల్ గనుపండువుగాఁ జెలంగ.
(ఆ ౨. ప. ౮)

పారిజాతాపహరణము-ముక్కుతిమ్మన్న.

సీ. పా. చంద్రికపూవన్నె జిలుగుదువ్వలువను
తడి యొత్తె నొక్క కాంతాలలామ. (ఆ. ౨. ౧౨.)

సారంగధరచరిత్ర-చేమకూర వేంకటకవి.

క. ..............చా
రుత మామోదయుతమా చిఱుతమారుతమా. (ఆ. ౨.)

చమత్కారమంజరి-సింహాద్రి వేంకటకవి.

క. అన్నులమోములఁ దేవుం
డన్నాతికి లేదు మధ్య మని తెలుపుటకై
సున్న లిఖించినకైవడి
కన్నియకును నాభి వింతకాంతుల నమరెన్. (ఆ. ౨.) 41

[2]ప. ఆంధ్రభాషాభూషణకారుఁడు, వేఁడిమయూఖములు, వాఁడి

---

1 ముద్రితప్రతియందు సింగసాళ్ల నరసింగన్న యనియున్నది.

2 క. వాఁడిమయూఖము లనఁగా, వేఁడిమయోధార లనఁగ వింజామర నా

కరమ్ములు, తనరుమనుష్యుఁడు, పేర్పునశ్వంబులునని యికా
రోకారాంతమునకే యుదాహరించినాఁడు. ఆకారాంతముల
మీఁదఁగూడ నుండవచ్చునని సిద్ధాంతీకరించుట. 42

గ లక్షణము.

క. అగు నను క్రియతోఁ బాసియుఁ
దగుఁ జెక్కువిభక్తులం బ్రథమఁ జెందును భ
క్తగణదయమానచిత్తుం
డగజాధిపుకీర్తి దిశల నలమె ననంగన్. 48

ప్రయోగము, ఆశ్రమవాసపర్వము-తిక్కయజ్వ.

క. మాతండ్రి పరాశరసుతు
చేతం బడసితి ననుజ్ఞ శీలపరత్వో
పేతుఁ డగుధర్మతనయుఁడు
ప్రీతి నొడంబడియె బంధుబృందం బలరన్. (ఆ. ౧.) 44

దీనిలోఁ "బరాశరసుతుచేత"ననెడి తృతీయ విశేష్యము, "మా
తండ్రి"యనెడి ప్రథమ విశేషణము.

ఆదిపర్వము-నన్నయభట్టు.

క. నీదుకులమ్మునకుఁ దగఁ బ్ర
మోదముతో రథము గడుపఁ దొడఁగుము నృపధ
ర్మోదయుఁ డర్జునుతోడను
గా దనక రణంబు సేయఁ గానీ కగునే. (ఆ. ౬.) 45

---

మూఁడవ త్రుంబు లనంగా, బోఁడిమిఁ గతకంఠవాచము నొల్లి తగన్.
ఆంధ్రభాషాభూషణము. ౧౩౩ పద్యము.

దీనిలో "నర్జునుతోడ" ననెడితృతీయ విశేష్యము, "నృపధర్మో
దయుఁ" డనెడి ప్రథమ విశేషణము.

ఉద్యోగపర్వము-సోమయాజి.

క. మీపనుపున రాజ్యముపా
లీపాండుతనూభవులకు నీకున్న భుజా
టోపభయంకరుఁ డర్జును
కోపానల మడరి ముట్టుకొనదే వారిన్. (ఆ. ౧.) 46

దీనిలో "అర్జునుఁ" (అర్జునునియొక్క)డను షష్ఠి విశేష్యము, "భయంకరుఁడు" అను ప్రథమ విశేషణము.

అరణ్యపర్వశేషము-శంభుదాసు.

ఉ. విగ్రహ మేల నెయ్యమున వీడుఁడు గౌరవరాజుఁ బార్థివ
ప్రాగ్రసరుండు ధర్మజునిపంపిది మీకు నలంఘ్యమిత్తఱిన్.
(ఆ. ౫.)

దీనిలో "ధర్మజుని" యనుషష్ఠి విశేష్యము, "ప్రాగ్రసరుండు" అను ప్రథమ విశేషణము.

నైషధము-శ్రీనాథుఁడు.

శా. భారద్వాజపవిత్రగోత్రు విమలాపస్తంబసత్సూత్రు వి
ద్యారాజీవభవుండు మారయకుఁ బుణ్యాచారభీమాంబకున్
గారామైనతనూజు నన్నసఘు శ్రీనాథాఖ్యుఁ బిల్పించి స
త్కారం బొప్పఁగ గారవించి పలికెన్ గంభీరవాక్ప్రౌఢిమన్.
(ఆ. ౧. ప. ౧౨.)

దీనిలో "మారయకు" అనుషక్తి విశేష్యము, "భవుండు" అను ప్రథమ విశేషణము.

మనుచరిత్రము-పెద్దనార్యుఁడు.

మ. అకలంకౌషధసత్త్వముఁ దెలియ మాయాద్వారకావంతికా
శికురుక్షేత్రగయాప్రయాగములు నే సేవింప కుద్దండగం
డక వేదండవరాహవాహరిపుఖడ్గవ్యాఘ్రి మిమ్మంచుఁగొం
డకు రాఁజెల్లునెబుద్ధిజాడ్యజనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్.
(ఆ. ౨. ప. ౧౬.)

దీనిలో "నిమ్మంచుఁగొండకు" అనుషక్తి విశేష్యము, "వ్యాఘ్రిము" అను ప్రథమ విశేషణము.

౬. లక్షణము.

క. తొడిగి యనిపల్కుచోటను
తొడి యని సత్కవివరుల్ కృతులఁ జెప్ప నగుఁ
మృదువుఁడు మెయి పాపతొడవులు
తొడి యంతయు వింత కాంతితో నొప్పె ననఁ. 50

ప్రయోగము, ఆదిపర్వము-నన్నయభట్టు.

చ. పొలుపుగఁ బూసి కట్టి తొడి భూరివిభూతి ప్రకాశితంబుగా.
(ఆ. ౮.)

విరాటపర్వము-తిక్కయజ్వ.

క. తదవసరంబున నొక్కట
పదియమ్ములఁ దొడి త్రిగర్తపతివక్షంబుఁ. (ఆ. ౩.) 52

మనుచరిత్రము-పెద్దనార్యుఁడు.

చ. తళుకుదుకూలశాటిఁ గటిఁ దాల్చి పటీర మలంది హారకుం
డలమణిపారిహార్యరశనాకటకాంగుళిముద్రికాదిభూ
షలు తొడి పారిజాతవికసత్ప్రసవావళిఁ బూని యొయ్యన
వ్వాలఁది వివాహవేది కలివేణులు దేఁ జనుదెంచె సిగ్గునన్.
(అ. ౫. ౭౫.)

రామాయణము-హుళక్కిభాస్కరుఁడు.

చ. నిరతము గాగ వింటఁ దొడి నిండుదెగ న్వడి నేయ నమ్మహా
శరమును మారుసేయు శరశక్తి గదాదులఁ ద్రుంచుచున్
భయం,కరగతిఁ బాఱి రక్కసునికంఠము ద్రుంచెను మేరు
శృంగముల్,దొరయు పసిండిబొమ్మికముతోడి శరంబు వసుం
ధరం బడన్. (యు. కా.)

వ. ఊఁటడిరి యన్నందుకు ఊఁటడి, తెప్పిరిరి యన్నందుకు తెప్పిరి, ఇటువలెఁ బ్రయోగములు గలవు. 55

౭ లక్షణము.

తే. జగ మనెడురూపమున జగచ్ఛబ్ద మడరు
తత్సమముఁ జేసి రేని సత్కవిజనములు
జగతి తేజో యశ స్తప శ్శబ్దములకు
తేజము యశము తప మన్న రాజ శర్వ. 56

ప్రయోగము, ఆదిపర్వము-నన్నయభట్టు.

చ. ఫలపవనాంబుభోజనశుభవ్రతవృత్తులఁ జేసి చూడ దు
ర్బలతను లయ్యు బ్రాహ్మణు లపారతపోబలసంపద న్మహా

బలయుతు లట్టివారలకు భవ్యుల కెన్న నసాధ్యమెద్ధియుం
గలదె చరాచరాఖిలజగంబులఁ బెద్దలు గారె చూడఁగన్.
(ఆ. ౭.)

ఆనుశాసనికపర్వము-తిక్కనసోమయాజి.

చ. అజునియనుగ్రహంబున విహంగమవల్లభుఁ డట్లు చాల న
క్కజమగు శౌర్యసంపదప్రకాశతనొందఁగఁ గేలి సల్పి యిం
ద్రజయమహోత్సవంబున నుదాత్తయశఃపరిపూరితంబులై
త్రిజగములున్ వెలుంగ వెసఁ దెచ్చె సుధారసపూర్ణకుంభ
మున్. (ఆ. ౧.)

నైషధము-శ్రీనాథుఁడు.

ఉ. ముద్దుమఱందికున్ హరిమొసల కార్యభరంబుఁ దీర్పఁగా
గద్దియమీఁదనుండి త్రిజగంబుల నేలికొనంగ నొల్లదే. 59
(ఆ. 3. ప. ౧౨౭.)

విజయవిలాసము_చేమకూర వేంకటకవి.

చ. ........................భూజగ మేడ మారుతా
శనజగ మేడ నెంతఘనసాహస మింతుల కంచు నెంచుచున్.
(ఆ. ౧. ప. ౧౫౨.)

ఆముక్తమాల్యద-రాయలు.

ఉ.......................సమస్తజగంబుల జాడ్యచేతన
ల్గా నుతి కెక్కు సైన్యపతికాంచననేత్రమునాశ్రయించెదన్.
(ఆ. ౧. ప. ౪.)

ర లక్షణము.

తే. కొన్ని యనుపల్కు నకును కెకురును బూర్వ
వర్ణదీర్ఘంబు మధ్యమవర్ణలోప
మలరు చావక పోవ కలపలుకులకును
మధ్యమాక్షరలోపంబు మదనమథన. 62

ప్రయోగము, శైవధము-శ్రీనాథుఁడు.

గీ. వానిఁ గలలోనఁ గాననివనజముఖియు
వాని మార్పడఁ జేర్కొని మానవతియు
వానిఁ గా నాత్మ భావించి వరునిఁ గవయ
నప్పళింపనిసతియు లే దయ్యె నెచట.(ఆ. ౧. ప. ౬౦.) 63
అందుననె,

మ. ధరణిం బొందనికోమలాంఘ్రికమలద్వంద్వంబులుణ ఘుర్మశీ
కరసిక్తంబులు గాని ఫాలములు వక్షఃశ్రోణులం బత్త్రకే
సరముల్ గందనిపూవుదండలు నిమేషవ్యాప్తిఁ గైకోని దృ
క్సరసీజంబులు నల్వురందుఁగని యెంగాంతాలలామంబొగిణ.
(ఆ. ౫. ప. ౧౮౨.)

వ. ఇయ్యవి యనుచోట నిటులనే యీాని యనురూపము వచ్చును.

ప్రయోగము, రామాయణము-ఎఱ్ఱాప్రగడ.

గీ-పా. దాన మిచ్చితి నని యీాని దీను భంగి. 66

వ. చావక, పోవక యనుటకు చాక, పోక యని రూపములు వచ్చును.

ప్రయోగము, ఉద్యోగపర్వము-తిక్కనసోమయాజి.

స్రగ్ధర.—

గాండీవజ్యారవంబుత్కటమయి చెలుచంగ్రష్మినంభీము బాహా
దండంబేపారిశుంభద్గదజడియుదురౌద్రంబుగాఁద్రోచినన్ వే
దండద్వద్వంబుమాడ్కిందతిమికవలుమాద్యద్గలిందాఁకినన్ డా
కుండంబోకుండగౌరవ్యులకువశ మెబిట్టోర్చిమూర్ఛిల్లకుండన్
(అ. ౧.)

౯ లక్షణము.

తే. ఊరిని నుత్తమపురుషంబు సెప్పుచోట
నందమై యుంఁ కుండు మార్కొందు ననఁగ
నుండు మూర్తుల నేన మార్కొందు ననఁగ
భుజగకేయూర కాశికాపురవిహార!. 69

ప్రయోగము, ఉద్యోగపర్వము-తిక్కనసోమయాజి.

క. గాండీవధరునియాహవ
పాండిత్యముఁ దలఁప కతని భండనమున మా
ర్కొందు నని యొకఁడు దలఁచుట
కొండం గని తగరు తాఁకఁ గోరుట కాదే. (ఆ. ౧.) 70

విరాటపర్వము-సోమయాజి.

ఉ. ఎండకు వాన కోర్చి దనయిల్లు ప్రవాసపుచోట నాక నా
కొందు నలంగుదు న్నిదురకుం దతి దప్పెదు దప్పిపుట్టె నొ

క్కుండను నెట్లో యనక కార్యము వచ్చినచోట నేలినా
తం దోకచాయ చూపినను దత్పరతం బని సేయుటొప్పుగుఁ.
(ఆ. ౧.)

సౌప్తికపర్వము-తిక్కనసోమయాజి.

క. పాండవులం బొంచాలురఁ
జండభుజావిభవ మొప్ప సమయించి కృతా
ర్థుండ నయి పేరు పెంపుం
గండు న్నొండు లేక కార్యము దలఁపఁ. (ఆ.౧.) 72

మౌసలపర్వము - తిక్కనసోమయాజి.

సీ-ఆ.వచ్చునే స్వదేశవర్తుల మై చూచి
కొండ మెల్లపనులు రండు వేగ. 73

ఉందురనుటకు ఉంద్రు, అందురనుటకు అంద్రు, కొందర
నుటకు కొంద్రు, మందురనుటకు మంద్రు, విందురనుటకు
వింద్రు. 74

౧౦ లక్షణము.

తే. ఒగి హాలంతంబు లొకకొన్ని యూఁదుచోట
దేల్చి పలుకంగ వచ్చును దెల్లముగను
చేసెను సపర్య లొగి నింద్రజితునితండ్రి
యబ్జరేఖావతంసున కన్నయట్లు. 75

ప్రయోగము, ఆదిపర్వము - నన్నయభట్టు.

చ. అనుపమితప్రభావు యజనాభిరతుఁ భరతాన్వయాభివ
ర్ధను సకలప్రజాహితవిధాను ధనంజయసన్నిభుఁ భవ

జ్జనకుఁ బరీక్షితుఁ భుజగబాలుఁ దసహ్యావిహోగ్రధూమకే
తనహాతిఁ జేసి చేసె నలిదాంతకృతాంతనికేతనాతిథిన్.(ఆ.౧)

అందునను,

క. సుతు లనఘులు వేవురు దమ
యుతులై యుదయించి సాంఖ్యయోగాభ్యాసో
న్నతిఁ జేసి ముక్తులై భూ
రితేజు లందఱును నూర్ధ్వరేతసు లైనన్. (ఆ. 3.) 77

అందునను,

క. మరుతులయంశంబునఁ బు
ట్టిరి మువ్వురు వివిధరణపటిష్ఠబలులు సు
స్థిరయశులు ద్రుపదసాత్యకి
విరాటభూపతులు భువనవిశ్రుతకీర్తుల్. (ఆ. 3.) 78

అందునను,

క. ఆకచుఁ డత్యంతవిపా
చాకులుఁ డై లోకనింద యగునర్థము నీ
వాకునకుఁ దెచ్చు టుచితమె
నాకు సహోదరివి తలఁప నాచిత్తమునన్. (ఆ. 3.) 79

నైషధము - శ్రీనాథుఁడు.

మ. కమలేందీవరషండమండితలసత్కాసారసేవారతిన్
గమికర్మీకృతనైకనీవృతుఁడ నై కంటిన్ విదర్భంబునన్.
(ఆ. ౨. ౨౧.)

అందునను,

సీ-పా. చదలేటిబంగారుజలరుహంబుల తూండ్లు
భోజనంబులు మాకుఁ బువ్వుఁబోఁడి. (ఆ. ౨. ౪౯.) 81

రాఘవపాండవీయము - పింగళిసూరన్న.

ఆ-వె. ఎందు వేఁట రారె యితరు లే మనసుతో
దారసంగసుఖము తప్పఁ ద్రోచి
తకట పాండురాజ యశమెన్న వై తతి
కూ్రరదశరథేశకులము రోయ. (ఆ. ౧. ప. ౨౯.) 82

విజయవిలాసము-వేంకటకవి.

గీ. తామ్రపర్ణినదీతీరధరణి నేలు
దొరతనముఁ దెల్పఁగా రాశి దొరలఁ బోసె
ముదితచేతులఁ దలఁబ్రాలము త్తియముల
మదితచేతు లగుచు సభాసదులు పొగడ. (ఆ ౨. ప. ౨౪.)

౧౧ లక్షణము.

క. ఒక్క కవి లే దటంచును
వక్కాణించుటను జెప్ప వలసెను నాకుఁ
డక్కైను దక్కై ననం జను
దక్కైను జయలక్ష్మి పురవిదారి కనంగన్. 84

ద్రోణపర్వము - తిక్కనసోమయాజి.

ఉ. ఒక్కఁడ చన్నవాఁడు విజయుండు మహీరజ మెక్కుడయ్యె న
ద్దిక్కునఁ బాంచజన్యమ యుదీర్ణత మ్రోయ దొణంగె నక్కటా

చిక్కైనా కౌరవాధములచేత నతం డిట నీవొకండవుం
దక్క నొరుండు దీర్పఁగనుదగ్రుఁడుబంధుఁడులేమి వేఁడెదన్.
(ఆ. 3.)

ఆరణ్యపర్వము-నన్నయభట్టు.

మత్తకోకిల.
దేవమూర్తులు పాండుపుత్త్రులు ధీరచిత్తులు వారిపెం
పీ వెలుంగనివాఁడవే ధరణీశ వాయుసుతుండు గాం
డీవియున్ భుజవిక్రమప్రకటీకృతుల్ వివిధాస్త్రవి
ద్యావిశేషులు వైరివీరులఁ దక్కనిత్తురె పోరునన్. (ఆ.౧.)

ఆరణ్యపర్వశేషము-శంభుదాసు.

క. ఎక్కడిరాఘవుఁ డక్కట
తక్కువయగుపేదమనుజుఁ దగిఁ వనములం
జెక్కడుమలఁ బడఁ దగునే
దక్కము మది నింక నొండు తలఁపులు దరుణీ. (ఆ. ౬.)

డగ్గఱ-దగ్గఱ,డప్పి-దప్పి,డిగి-దిగి, డెప్పరము-దెప్పరము.
ఈలాగు నుభయప్రయోగములు కలవు. 88

౧౨ లక్షణము.

తే. నాటడా ననుచోటను నాడగా న
నంగఁ జెల్లును సుకవిజనంబులకును
*యేయ శరములు క్రీడి యామాయభిల్లుఁ

* ముద్రితప్రతియందు "క్రీడి నారసములు సేయ మాయభిల్లుఁ" డని ఛందోభంగముగ నున్నది.

డించు కేనియు మదిని జలించఁ డనఁగ. 89

ప్రయోగము, ద్రోణపర్వము-తిక్కనసోమయాజి.

క. తోడన హయసూతుల నో
గాడఁగ నేయుటయు నతఁడు గనలి ఘనపవి
క్రీడయుపోలెం గొని పై
నాడఁగ నిగుడించె త్రిదశనారాచములన్. 90

౧3 లక్షణము.

*ఆ. వె. పరసఁ గొన్ని గలవు జాత్యేకవచనముల్
వానిరీతు లెఱుఁగవలయుఁ గవులు
హరునిన్నృత్తకేళి యత్తెత్తిచూచిరి
యఖిలదివిజవర్యు లన్నయట్లు 91

ప్రయోగము, శాంతిపర్వము-తిక్కనసోమయాజి.

ఉ. ................................సహస్రబాహుతా
స్ఫూర్జనము న్వెలుంగఁగ నృపుల్ దనయాజ్ఞఁ దల న్వహిం
పఁగన్. (ఆ. ౨.)

నైషధము-శ్రీనాథుఁడు.

సీ-పా. అత్తెత్తిచూచిరి యాకాశమండలా
స్థానరత్నంబు నౌత్తానపాది. (ఆ. ౫. ప. ౧౦౧)

---

* గీ. 'ఎన్న జాత్యేకవచనము లొన్ని గలవు, వానిపద్ధతు లెఱుఁగంగ వలయుఁ గవులు' అని ముద్రితప్రతియందు పైరెండుచరణములు గీతమునకును గ్రిందిచరణము లాటవెలఁదికిని జెంది ఛందోభంగముగ గానవచ్చుచున్నది.

విజయగిలానము-చేమకూరవేంకటకవి.

గీ-పా. కొముతూపులు వెండ్రుకఁ గట్టఁబడును. (ఆ.3.ప.౬౭.)

మేఘసందేశము-కాళిదాసు.

శ్లో. హస్తే లీలాకమలమలకే బాలకుందానువిద్ధం
సీతాలోధ్ర ప్రసవరజసా పాండుతామాననే శ్రీః
చూడాపాశే నవకురవకం చారుకర్ణే శిరీషం
సీమన్తే చ త్వదుపగమజం యత్ర నీపంవధూనామ్. 95
(౨. సర్గ. శ్లో. ౨.)

౧౪ లక్షణము.

తే. తెలియ భూతార్థగోచరదేవమాన
వక్రియాపదములు బహువచనయుక్తిఁ
గలసి వర్తిల్లు నచ్చులు గలియకుండు
హారునకై కేలుమోడ్చిరి యమరు లనఁగ. 96

ప్రయోగము, ఆదిపర్వము-నన్నయభట్టు.

సీ-గీ. కొంద ఱర్థముల్ వారికిఁ గూర్చి యిచ్చి
రవనిసురులకు నిచ్చిరి యందు గొంద
ఱెవ్వరికి నీయ కటు తమయిండ్లఁ బెంతి
కొని సుఖం బుండి రథములై కొంద ఱందు. (ఆ. ౭.) 97

ఉద్యోగపర్వము-తిక్కనసోమయాజి.

మ. గురుభీష్మాదులు చూచుచుండ సభ విూకుం గీడునాఁడట్లు ము
ష్కరులై చేసిరి యంత చేసియును పశ్చాత్తాపముం బొంద నో

పరు వారెన్నఁడు నట్టిచోటగ్రుపయుంబంధుత్వముందక్క మె
వ్వరుగోపింపరెయాదు గాత్మకులగర్వ శౌర్యములుప్పాచినన్.
(ఆ. 3.)

నైషధము-శ్రీనాథుఁడు.

మ. బలభిద్వహ్నిపరేతరాజవరుణుల్ పర్యుత్సుకత్వంబు సం
ధిలఁ గూర్చుండిరి యొండొరుం గదిసి యర్థిం దత్ప్రదేశం
బునన్. (ఆ. 3. ప. ౨౮.)

౧౫ లక్షణము.

1తే. పరఁగలోకమునందని పలుకుచోట
లోకమునయం దనఁగవచ్చుఁ బ్రాకటముగ
వినుతికెక్కను జాలలోకమునయందు
చంద్రరేఖావతంసు సచ్చరిత మనఁగ. 100

ప్రయోగము, అరణ్యపర్వశేషము-శంభుదాసు.

చ. ఉరమున యందుఁ గన్నులుపృథూదరదేశమునందు నోరుప్ర
స్ఫురితభుజద్వయంబుగల భూమి ధరోన్నతభావముం గరం
బరుదుగ నుగ్రమైన వికృతాకృతితోడ నశేషసత్వఘ
స్మరుఁడగుచున్న వానిఁబటుసత్వుఁగబంధునిగాంచిరచ్చటన్.
(ఆ. ౬. ప. ౩౫౨)

---

1 ఈపద్యమునందలి క్రింది రెండుచరణములును మాతృకయందు "వినుతికెక్కు లోకమునయందు చంద్రరేఖావతంసుకీర్తి యన్నయట్లు" అని ఆటవెలఁదికిఁ జెంది ఛందోభంగముగ గన్పట్టెడిని.

నైషధము-శ్రీనాథుఁడు.

మ. ఒకరత్నంబు విదర్భదేశమున యం దుద్భూతమై పార్థివ
ప్రకరంబున్ భ్రమియింపుచున్న యది. (ఆ. 3. ప. ౧౮) 102

౧౬ లక్షణము.

ఆ-వె. కర్మధారయంబు గావించుచోటను
నూఁది పలుకవచ్చు నొక్కచోట
స్ఫటకృపావిభూతిఁ బోలుచు శివుఁడు మాకు
నభిమతార్థ మిచ్చు నన్న యట్లు. 103

ప్రయోగము, కవులషష్ఠము.

శా. శ్రీరామామణిసీతనాథుని యురస్సీమ న్నిజచ్ఛాయ గ
న్నారం గన్గొని యాత్మనన్యవనితేర్ష్యం బూన తత్కంధరన్
హారం బున్పుచునింకఁ జూడుమనఁదానొంటంద్రపం జెందఁ బో
ల్పారున్ రాముఁడుఁ బ్రోచుఁగాతనిలతిమ్మాధీశుఁదిమ్మాధిపున్.

౧౭ లక్షణము.

ఆ-వె. ప్రతిఘటించె ననెడు పట్టున ప్రతిఘటి
యించె ననఁగఁ జెల్లు నెల్లిదముగ
భానుకోటితోనఁ బ్రతిఘటియించెను
హారునిదివ్యతేజ మన్న యట్లు. 105

ప్రయోగము, నైషధము-శ్రీనాథుఁడు.

క. ఆరయ నీయుదయమునకుఁ
గారణమై యేకులంబు గాంభీర్యమునన్

దారాపతిఁ గన్న పయః
పారావారంబుతోడఁ బ్రతిఘటియించెన్. (ఆ. ౪. ప. ౯.)

*వ. ఆంధ్రభాషాభూషణకారుఁడు సమస్తలఘుద్వ్యక్షరముల మీఁద గాని వికల్పము పుట్ట దన్నాఁడు. తదక్షరముల మీఁదను నుండవచ్చును.

౧౭ లక్షణము.

తే. పరఁగ సంతోషశబ్దతద్భవము సేయఁ
జనును సంతోషమును సంతసం బటంచు
నిరుదెఱంగులఁ బలుకంగ నెల్లకృతుల
భుజగకేయూర కాశికాపురవిహార. 18

ప్రయోగము, ద్రోణపర్వము-తిక్కనసోమయాజి.

క. నీసైనికు లెంతయు సం
తోషిల్లుచు నార్చి రపుడు దుఃఖితులై కుం
తీసుతుల వారు దీనద
శాసంగతు లైరి బాష్పజలము ల్దొరుగన్. (ఆ. ౨.)

౧౮ లక్షణము.

క. పెనచికొని కూడుకొని యిడి

---

* క. అసమస్తలఘుద్వ్యక్షర, లసితములగు తత్సమంబులం దెప్పెడిచోఁ, బొసఁగు నియించుటయున్ గ్రియ, లసద్ధృతయించుటయె క్రియల నగు పెఱయెడలన్. ఆంధ్రభాషాభూషణము 61 పద్యము.

కాని యనుశబ్దములఁ గృతులఁ గూరుచువేళం
గాని శబ్దపూర్వవర్ణం
బున కిత్వోత్వములు వచ్చు భుజగవిభూషా. 109

ప్రయోగము, కర్ణపర్వము-సోమయాజి.

ఇత్వము వచ్చినందులకు:—

చ. వికలతరప్రయత్నపృథివీపతిఁ గన్గొని ద్రోణపుత్రక
ర్ణకృపులుతక్కునుంగలుగునాయకులుం రయమారవచ్చిగూ
డికొనినఁజూచియంతయు వడిం జనుదెంచిరి ధర్మసూనుపాం
తకు సముదగ్రులై యతనితమ్ములు సంగరకౌతుకంబునం.
(అ. ౧.)

ఉత్వము వచ్చినందులకు:—

ఆముక్తమాల్యద-రాయలు.

చ. ఒకమఱి బుడ్డగింప విలయోదకము ల్వయి కుబ్బి చిప్ప వ్ర
చ్చుకొని మహాభ్రవీథిఁ జన సూకరత న్మెయి వెంచి వెండి క్రిం
దికిఁ గయివ్రాలు తత్సలిలనిర్మలధార నతఃపరస్ఫుర
త్ప్రకృతికి నీయజాండమునుబంగరుముంగరఁ గా నొనర్పవే.
(అ. ౪. ప ౨౧.)

౨౦ లక్షణము.

క. జడపదబహువచనములకు
నిడఁ దగును విశేషణము లనేకవచనము
ల్మృడునిఘనకీర్తులు బెడం
గడరెం దట్టమయి దిశల నన్న విధమునం. 111

ప్రయోగము, ఆదిపర్వము-నన్నయభట్టు.

మాలిని. సురపతిసభ జూడం జూడ నంగారవృష్టు
ల్గురిసెఁ గులిశధార ల్కుంఠితం బయ్యె దిక్కుం
జరమదము లడంగె న్సర్వదిక్పాలకాంతః
కరణములు భయోద్వేగంబున న్సంచలించెన్. (ఆ.౨.) 112

ఆముక్తమాల్యద-రాయలు.

శా. ప్రాతర్వేళల నట్టి వెట్ట సొగసై పాటిల్లెఁ గుంభోంభనో
ద్ఘాతాంబుధ్వనివాద్యమై మరుదథఃపుంజీభవత్పాటలా
వ్రాతా మ్రేడితనిస్తభూసురభిళారామంబు కుల్యాబహు
స్రోతస్సంధుల నందు యంత్రసతికృతోప్రోద్గీతగేయౌఘముల్.
(ఆ. ౨. ౪౬.)

౨౧ లక్షణము.

క. నిలువుము పిలువుము కొలువుము
గెలువుము విడువు మనగా దగిన బహుళబ్దం
బులకుం దృతీయవర్ణము
తొలఁగిన దోషంబు లేదు తుహినాంశుధరా. 114

ప్రయోగము, విరాటపర్వము-సోమయాజి.

ఉ బుద్ధులు చెప్పు టెల్ల నటు పో విడు మెత్తెయి నైననౌఖ్యసం
సిద్ధి యొనర్పు నాకు నెడఁ జేసినఁదాపమురూపుమాపు నా
వృద్ధియ కోరుదేని యవివేకివి నీ వని నన్ను నిట్లసం
బద్ధము లైనవాక్యములు పల్లక వేఁ బిలిపింపు కోమలిన్.
(ఆ. ౨.)

౨౨ లక్షణము.

క. ఏయన నైన ననుటయే
  నై యన కలిగి యనునర్థ మలవడి యుండున్
  సేయఁగ ననియెడిచోటను
  సేయుఁ డనివచింపఁ జెల్లు శేషవిభూషా. 116

ఏయనుటకు:—

నైషధము-శ్రీనాథుఁడు.

ఉ................................................ [1]నెందఁటే
  వేలువు లోలి మై ననుభవించిన. (ఆ. ౨. ప. ౧౨౧.)

ఎందటే యనఁగా నెందఱైన ననుట.

ఐయనినఁ గలిగి యనునర్థము వచ్చినందులకు:—

ద్రోణపర్వము - సోమయాజి.

సీ-పా. అప్సరోగణములు నాటలు పాటలు నై వినోదింపంగ.
(ఆ. ౨.)

సేయుఁ డనుటకు:—

భీష్మపర్వము-సోమయాజి.

క. ఆపన్నిద్దరునై న్యాస్తోపసమేతులయినగదియుఁడును. (ఆ. ౨.)
  కదియుఁ డనఁగాఁ గదియఁగా ననుట.

౨౩ లక్షణము.

తే. వర్తమానార్థఘటనచే వఱలు కర్మ

1 నైషధము మాతృకయందు 'నెందటో' యని చూపట్టుచున్నది. సూరకవి యిందు నీపద్య ముదాహరించుట ప్రమాదము గాదు గదా?

ధారయవుటుత్వమున నచ్చు దగిలెనేని
యగు ద్రుతంబుగ నత్వమే లతఁ డనంగఁ
జెల్ల దేలు నతం డనఁ జెల్లు శర్వ. 120

వ. వర్తమానార్థమును జెప్పనికర్మధారయములకు నచ్చుపై
నుండ నకారప్రాప్తి లేదు ఎట్టులనిన:—నూఱంచులవాలు,
పెక్కేనుంగులు, ఈరేడుజగంబులు, పట్టంచులదుప్పటి,
ముందాకు మొదలగునవి. 121

౭౮ లక్షణము.

ఆ. వె. షష్ఠిమీఁద నచ్చు సంధి చేసిరయేని
యొదవుఁ బాయు నత్వ మొక్కవేళ
నాకు నానతిచ్చె నాకానతిచ్చె న
నంగ విగతదోష నాగభూష. 122

౭౯ లక్షణము.

క. నాంతక్రియాపదంబుల
పొంతల నచ్చున్న నత్వము ధ్రువంబుగ నౌ
సంతత మొదవుం బాయును
జెంతల వాల్లుండెనేని శ్రీశైలపతీ. 123

౮౦ లక్షణము.

తే. పురమునందలివారని పొసగఁ బలుకు
నెడఁ బురంబునవా రని యుడుగ వచ్చు

నిట్టు వింతప్రయోగమ్ము లెఱుఁగవలయు
నాంధ్రసుకవు లహార్యకన్యాసహాయ. 124

ప్రయోగము. సభాపర్వము—నన్నయభట్టు.

చ. అవనితలంబు వ్రస్సెనో హిమాచలశృంగము భిన్నమయ్యెనో
శ్రవణవిదారణం బయిన శబ్దము దానది యేమియొకో భై
రవముగ వీఁచె నంచును బురంబునవారుభయంబు నొందగా
నువిదలగర్భము ల్గలఁగె నుక్కుణఁగెన్ మగధేశసైన్యముల్.

ఆదిపర్వము—నన్నయభట్టు.

తే. తల్లి నీకులగోత్రసౌందర్యములకుఁ
దగినపతిఁ గంటి దానికిఁ దగఁగ గర్భ
మయ్యె నీదుగర్భమునవాఁ డఖిలభువన
వహానమహానీయుఁ డగుచక్రవర్తి సుమ్ము. (ఆ. ౪.) 126

అందునసె.

సీ. పా. అళినీలకుటిలకుంతలములకాంతియు
నెలజవ్వనంబును విలసనమును. (ఆ. 3.) 127

ఆరణ్యపర్వము—ఎఱ్ఱాప్రెగడ.

సీ. పా. కేళిఁ గ్రుమ్మరు పద్మగేహావో భవదీయ
జనకత్వమున సముజ్జ్వలితుఁడైన
గీ. పా. పుణ్యుఁ డేవంశమునవాఁడు పుష్పుఁబోడి. (ఆ. ౬.)

౨౭. లక్షణము.

క. [1]కవు లేర్పరించుచో రెం
డవ మూఁడవ యనెడి యెడల యతు లిడుదురగా
శివుఁడు ప్రసవాయుధునిమూఁ
డవకంటిం జూడ భస్మ మయ్యె ననంగన్. 129

ప్రయోగము. సభాపర్వము—నన్నయభట్టు.

సీ. పా. ఆయంబునందు రెండవభాగ మొండె మూఁ
డవభాగ మొండె యం దర్ధ మొండె. 130

పారిజాతాపహరణము, ముక్కుతిమ్మన్న

చ. కువలయపత్త్ర నేత్ర గనుఁగొంటివె కన్నులపండు వయ్యె రెం
డవవినతాతనూభవుని యంపము. 131

౨౮. లక్షణము.

తే. ధర ఋకారాంతశబ్దంబు ద్వంద్వమైన
రేఫయగుచుఁ బ్రవర్తిల్లు దృఢముగాను
బత్రివరహయవాగ్వధూనేత్రముఖసు
రాభివందితపాదాబ్జ యన్న యట్లు. 132

---

1 ముద్రితప్రతియందు ౨౭ వలక్షణమునకు బదులుగా నీక్రిందిలక్షణముగలదు. తే. ఒక్కఁడు నొకండు నుండుదు రుండ్రు వాండ్రు, వారు వారలుం జేయుచున్నారు జేయుచున్నవా రిండులిండ్లుఁ బ్రయోగభేదములు తెలుం గెఱుఁగవలె కవుల్ భుజగభూష.

ప్రయోగము. ఆదిపర్వము—నన్నయభట్టు.

ఉ. క్షత్త్రియవంశ్యులై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ
క్షత్త్రియవైశ్యశూద్రులనఁగాఁ గలనాలుగుజాతులన్ స్వచా
రిత్రము దప్పకుండఁగ బరీక్షితుఁ గాచినయట్లు రామమాం
ధాత్రరఘుక్షితీశులుముదంబునఁగాచిరె యేయుగంబునన్.

గద్యము. ఇది శ్రీమదశేషమనీషిహృదయంగమమృదుపదనీరంధ్ర శుద్ధాంధ్రరామాయణ ఘటనావైదుషీధురంధ రాడిదము బాలభాస్కరకవితనూభవ సరసకవిత్వవైభవ సౌజన్యనిధాన సూరయాభిధాన ప్రణీతంబైన కవిసంశయవిచ్ఛేదనం బను లక్షణంబునందుఁ బ్రథమతరంగము. 184

స మా ప్త ము.

శ్రీ ర స్తు.

# కవిసంశయవిచ్ఛేదము.

## ద్వితీయతరంగము.

---

౧ లక్షణము.

ఆ. వె. ఊఁది పలుకుచోట నొగిఁ దేల్చి పలికిన
రేఫ గాదు శకటరేఫ గాని
తద్భవపదములఁ దవిలిన యారేఫ
రేఫ గాని శకటరేఫ గాదు. 1

వ. ఊఁది పలుకుచోటఁ దేల్చి పలుకుట యెటువలె ననిన:— కఱ్ఱిమేను-కఱిమేను, కిఱ్ఱుచెప్పు-కిఱుచెప్పు, గొఱ్ఱె-గొఱియ, పుఱ్ఱె-పుఱియ, కట్టెఱ్ఱు-కట్టెఱు, ఇట్టివి. శ్రీ-సిరి, స్మరుండు-మరుండు, అప్సరస-అచ్చర, కర్పూరము-కప్పురము, నిర్భరము-నిబ్బరము, స్థిరము-తిరము, అద్భుతము-అబ్బురము, ఆశ్చర్యము-అచ్చెరువు, అర్ధము-అర, గర్వము-గరువము, పర్వము-పరువము, ధర్మము-దరమము, ఇట్టితద్భవముల మీఁద వచ్చినరేఫలు శకటరేఫలు గావు. 2

శకటరేఫపద్యములు.

క. చెఱు కెఱు కొఱవు మెఱవు కొం
దఱు పల్మఱు గొఱియ పుఱియ తఱి నెఱి మఱియుం

గఱచుట మఱచుట పఱచుట
వెఱచుట చెఱచుట విఱచుట వెఱగుం దెఱఁగున్. 3

క. మఱుఁపును పందఱయును జా
పఱ దగ్గఱ వాతెఱయును బఱి యఱిముఱియుం
గిఱికొని గుఱుకొని నఱకుట
కొఱఁకుటయును కఱకు దుఱుకు కుఱుచ తఱుచనన్. 4

క. నెఱకలు పెఱవా రఱచే
యొఱకలు కొఱ కొఱవి తఱుము టెఱుకుట పిఱుదన్
వఱలుట పఱియలు నఱియలు
కుఱు పఱముట తెఱచు టనఁగఁ గొఱగా మనఁగన్. 5

క. ఊఱు మఱ చేర్పఱచి పఱత
దఱియ యఱక యొఱుక పెఱిక తఱుముట మిఱుమి
ట్లఱువది కుఱుకులు నేమఱి
యొఱచుట నుఱుమాడి కొఱఁత యుఱకడ చఱియున్. 6

క. కెఱ యేడ్తెఱ పఱవు పిఱికి
కఱటియుఁ జిఱునగవు పగఱ కట్టెఱ కఱియున్
కఱ దుఱవును గఱకంఠుఁడు
దుఱదుఱ యక్కఱయు నుఱని చొఱుముఁ డనంగన్. 7

నన్నయభట్టుగారి ఆదిపర్వమునందలి ప్రయోగములు.

క. చఱచి యొకచేతఁ గూర్మము
టెఱచేత గజంబుపట్టి పెనచి ఖగేంద్రుం

డిఱికికొని గగనవీథిం
బఱచె వియచ్చరవిమానపంక్తులు దూలన్. (ఆ. ౨.) 8

సీ. గీ. వెలుఁగుపడఁగఁ బాతి వెలిపింతు మొజ్జలు
గఱచుచుఁ గడలేని యొఱుకఁ దనరు. (ఆ. 3) 9

సీ. పా. వేదంబులును ధనుర్వేదాదివిద్యలు
గఱచుచుఁ గడలేని యొఱుకఁ దనరు. (ఆ. 3. 10

క. ఎఱుక గలవారిచరితలు
గఱచుచు సజ్జనులగోష్ఠిఁ గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగినదానిన
మఱువ కనుష్ఠించునది సమంజసబుద్ధిన్. 11

క. నెఱి నుఱక వైరివీరుల
నెఱకలు దూలంగ నేయు నృపపుంగవునం
పఱ కోపక దయ వెడలిరి
వెఱచి విషణ్ణులయి సకలవిషయాధిపతుల్. (ఆ. ౪.) 12

గీ. పఱున నోపక యున్న మైమఱచి వెంటి
బెనఁగ యున్నను బ్రసవింప మొనసియున్న
దెవ్వలుపడియున్న మృగములఁ దివిరి యేయ
వెఱచు నాహారముగ మను నెఱకులైన. (ఆ. ౫.) 13

క. కఱచునెడ నేయునెడ వడిఁ
బఱచునెడం బెనఁగునెడ నపాతబలంబుల్
మెఱయునెడ భీమునకు నం
దఱుఁ గీడ్వడఁ దొడఁగి రుద్ధతులు రాజసుతుల్. ఆ. ౫.) 14

గఱచుట మఱచుట పఱచుట
వెఱచుట చెఱచుట విఱచుట వెఱగుం దెఱఁగుఁ. 3

క. మఱువును పందఱయును జూ
పఱ డగ్గఱ వాతెఱయును బఱి యఱిముఱియుం
గిఱికొని గుఱుకొని నఱకుట
కొఱఁకుటయును కఱకు చుఱుకు కుఱుచ తఱుచనఁ. 4

క. నెఱకలు పెఱవా రఱచే
యొఱకలు కొఱ కొఱవి తఱుము టిఱుకుట పిఱుదఁ
వఱలుట పఱియలు వఱియలు
కుఱు వఱముట తెఱచు టనఁగఁ గొఱగా మనఁగఁ. 5

క. ఉఱు మఱ చేర్పఱచి వఱత
దఱియ యఱక యొఱక పెఱక తఱుముట మిఱుమి
ట్లఱువది కుఱుకులు నేమఱి
యొఱచుట నుఱుమాడి కొఱఁత యుఱకడ చఱియుఁ. 6

క. తెఱ యేఱైఱ పఱపు పిఱికి
కఱటియుఁ జిఱునగవు పగఱ కట్టెఱ కఱియుఁ
కఱ చుఱవును గఱకంఠుఁడు
చుఱచుఱ యక్కఱయు నుఱని చొఱుముఁ డనంగఁ. 7

నన్నయభట్టుగారి ఆదిపర్వమునందలి ప్రయోగములు.

క. చఱచి యొకచేతఁ గూర్మము
చెఱచేత గజంబుపట్టి పెనచి ఖగేంద్రుం

డిఱికికొని గగనవీధిం
బఱచె వియచ్చరవిమానపంక్తులు దూలన్. (ఆ. ౨.) 8

సీ. గీ. వెఱగుపడఁగఁ బాఱి వెఱపింతు మొజ్జలు
గఱదుదుఁ గడలేని యొఱుకఁ దనరు. (ఆ. 3) 9

సీ. పా. వేదంబులును ధనుర్వేదాదివిద్యలు
గఱదుదుఁ గడలేని యొఱుకఁ దనరు. (ఆ. 3. 10

క. ఎఱుక గలవారిచరితలు
గఱచుచు సజ్జనులగోష్ఠిఁ గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగినదానిన
మఱవ కనుష్ఠించునది సమంజసబుద్ధిన్. 11

క. నెఱి నుఱక వైరివీరుల
నెఱకలు దూలంగ నేయు నృపపుంగవునం
పఱ కోపక దయ వెడలిరి
వెఱచి విషణ్ణులయి సకలవిషయాధిపతుల్. (ఆ. ౪.) 12

గీ. పఱన నోపక యున్న మైమఱచి పెంటి
బెనఁగ యున్నను బ్రసవింప మొనసియున్న
దెప్పలుపడియున్న మృగములఁ దివిరి యేయ
వెఱదు నాహారముగ మను నెఱకు లైన. (ఆ. ౫.) 13

క. కఱదునెడ నేయునెడ వడిఁ
బఱదునెడం బెనఁగునెడ నపాతబలంబుల్
మెఱయునెడ భీమునకు నం
దఱఁ గీడ్పడఁ దొడఁగి రుద్ధతులు రాజసుతుల్. ఆ. ౫.) 14

క. మఱియును నొకనాఁ డెవ్వరు
నెఱుఁగక యుండంగ గౌరవేంద్రుఁడు ధర్మం
బెఱుఁగక విష మన్నముతో
గఱుకొని పెట్టించె గాడ్పుకొడుకున కోలిన్. (ఆ. ౫.)

సీ. గీతపాదము. ఎఱిఁగి వానితపము చెఱుపఁ బనిచె. (ఆ. ౫.)

క. వెఱచఱవ నీటిలో న
క్కఱగా నొక మొసలి చూట్కికి నగోచరమై
పఱతెంచి కుంభసంభవు
చిఱుదొడ వడిఁ బట్టుకొనినను శిష్యులు చెదరన్. (ఆ. ౫.)

క. గుఱుకొని కార్యాకార్యము
లెఱుఁగక దుశ్చరితుఁడై యహితుఁ డగునేనిన్
మఱువక గురులైనను జను
లెఱుఁగగ శాసించునది మహీశుఁడు బుద్ధిన్. (ఆ. ౬.) 18

క. తఱి యగునంతకు రిపు దన
యఱకడఁ బెట్టుకొని యుండునది తఱి యగుడుం
జెఱచునది తాతిమీఁదన
వఱలఁగ మృద్ఘటము సత్తి వైచినభంగిన్. (ఆ. ౬.) 19

క. ఎఱిఁగితి మిది నీతెఱఁగే
మఱ కెఱుఁగనియట్లు గూఢమతి నుండుద మిం
దఱ మింద పురోచనకృతి
నెఱి నేర్పడునంతకు విశ్వసితాత్ములమై. (ఆ. ౬.) 20

సీ. ఆ. ఉఱుముగాఁగ నిట్లు నెఱయంగ సత్వంబు
మెఱసి రాత్రి నెల్ల నుఱకఁ బవన
తనయుఁ డరిగె. (ఆ. ౬.) 21

ఉ. ఉఱఁడు సురేంద్రుఁడైన బలియుండు హిడింబుఁడు వాని
దాఁడికిఁ, వెఱవనివారలుం గలరె వీరలు ముంద రెఱుంగ
రక్కటా, యెఱిఁగిరయేని యిట్లు తమయిందుల నుండిన
యట్లు మెచ్చ కే,మఱిశయనింతురే కదుఁ బ్రమాదము సేసిరి
బుద్ధిహీనులై. (ఆ. ౬.) 22

సీ. గీతపాదము. వేఱచి భీమసేను మరువు సొచ్చె. (ఆ.౬.) 23

చ. నెఱికురులుఁ విలోలసితనేత్రయుగంబునునొప్పు లొప్పువా
తెఱయునుదీనియాననము తెల్పుఁగరంబుమనోహరంబు నే
నఱిఁగినయంతనుండియును నిట్టిలతాలలితాంగిఁ జూచియే
యెఱుఁగ సురేంద్రుకన్యకలు నిట్టిరె రూపవిలాససంపదఁ.

సీ. పా. మెఱుపును బోలెను ఁఱలు నుత్పలగంధి. (ఆ. ౭.)25

ఆ. వె. కఱకు దర్భ పూరిపఱుపులు భిక్షాన్న
మశన మట్టివారి నతిముదమున
నాదరించెఁ బ్రీతి నాఢగర్భేశ్వరి
యయ్యు నేవగింప దయ్యెఁ గృష్ణ. (ఆ. ౩.) 26

క. ఉఱుముచు మెఱయుచుఁ బిడుగులు
వఱలఁగ నల్లడలఁ బడ నవారితవృష్టుల్

గుఱుకొని కురియఁగఁ బంచెను
మఱియును నయ్యనలుమీఁద మఘువుం డలుకన్. (ఆ. ౮.)

ఆ. వె. వెఱచి తల్లిఁ దోఁక గఱపించుకొని దివి
బఱచువాని జూచి పార్థుఁ డలిగి. (ఆ. ౮.) 28

క. మఱచునొకొ మఱవకుండియు
నెఱుఁగక యుండునొకొ యనలుఁ డెఱిఁగియు దన్నే
మఱునొకొ పుత్త్రులఁ గావం
గుఱుకొని నమ్మంగఁ దగునె క్రూరాత్ములకున్. (ఆ. ౮.) 29

సభాపర్వమునందలి ప్రయోగము.

క. వెఱచఱవఁ బట్టుకొని వడిఁ
జఱచి జరాసంధు నొడలిసంధుల యెమ్ముల్
విఱిచి వధియించి యార్చెను
వఱలఁగ భీముండు భువనవలయం బదరన్. (ఆ. ౧.) 30

క. వెఱచఱవ నింతకంటెను
దఱుచుగ బాణంబు లేసి తడయక పగఱం
జెఱుతు నని యిసుముఁ జల్లుచు
నుఱక ధనంజయుఁడు రణజయోన్నతి నరిగెన్.(ఆ.ప.3 ౦౪)

అరణ్యపర్వమునందలి ప్రయోగము.

క. కఱుకని యెఱుఁగక నీకున్
మఱుకువ మార్కొన్న తప్ప మఱుపుము నన్నుం

గఱకంఠా! క్షమియింపుము
నెఱి నెవ్వరి కెఱుఁగ నగున నీచరితంబుల్. (ఆ. ౧. 82

సీ. పా......................కొండ

ఆ. వె. అఱచి ప్రాణభీతిఁ బఱచి మహీజంబు
లెక్కి రందుఁ గొండ లుక్కణంగి. (ఆ. ౨.) 83

క. అఱపోఱడు కుఱుచ చేతులు
నొఱవశరీరంబుఁ గలిగి యొరులకుఁ జూడం
గొఱగాకుండియు మన్మథు
నొఱవులఁ బడియెడు నితండు యువతిప్రియుఁడై (ఆ ౨.)

చ. వఱలఁగ రాముఁ డంత ననవద్యుఁడు వచ్చి మహాప్రలాపియై
యఱచుచు నున్న తల్లిని గృతాంతవశీకృతుఁడైన తండ్రి ను
క్కఱఁ గని తీవ్రశోకపరిఖేదహతుం డయి తత్ప్రకార మం
తెఱిఁగి మహార్తమేనియుసహింపఁగ నోపక క్రోధదీప్తుఁడై.
(ఆ. 3.)

నన్నయభట్టుగారి ప్రయోగములు ముగిసెను.

ఇంక నెఱ్ఱాప్రగడగారి ప్రయోగములు.

ఆరణ్యపర్వశేషము.

క. ఉఱ వగునారికవంటలు
గొఱియలపాఁడియును దఱుచగున్ బురుషులకున్
దెఱవలు చుట్టము లయ్యెద
రెఱచియు భుజియింతు రర్థి నెల్లజనంబుల్. (ఆ. ౪.) 86

చ. ఎఱుఁగక తప్పుఁ జేసితి సహింపఁగదే కదు దుర్భవంబునన్
బఱుపకుమయ్య నావుఁడు గృపన్ మునినాథుఁడు నివ్వెథం
బుగా, నెఱుకుకులంబునందు జనియించియు ధర్మవు నెల్ల
నిమ్ముగా, నెఱిఁగెదు తల్లిదండ్రులకు నెంతయుఁ బ్రీతి యొ
నర్తు భ_క్తితోన్. (ఉ. ౫.)

గీ. పా పితికితన మేమఱుటయును నెఱవృతనము. (ఆ.౬.) 38

గీ. పా. కొఱవిఁ ద్రిప్పినయొప్పున మెఱసెఁ బార్థు. (ఆ.౬.) 39

మ. పఱచుం దప్పఁగఁ జేయులంతి నిలుచుం బట్టిక యాసానలఁ
బిఱువోవుం బొసలందు డిందుఁ బొడముం బిట్టుల్క వేడాఁ
టుఁ గ్రమ్మఱి చూచుం జెవిదార్చి నిల్చి మలయున్ట్టాడు
గ్రోడాడు నే, మఱిన ట్లుందుఁ దృణంబు లాను నలయున్
మాయామృగం బిమ్ములన్. (ఆ. ౬ ప. ౩౨.)

క. తెఱపి గని దాసవేశ్వరుఁ
డుఱక గృపాణమున నాఖగోత్తము నెఱకల్
నఱికిన( గూలె నతండిల
నఱనఱలై పవనహతమహాభ్రమువోలెన్. (ఆ. ౬.) 4

క. అఱువదికోటులు కపివరు
లుఱక జగత్త్రయముఁ జెలుచ నువ్విళ్ళుగొనం
దఱిగొన్న యట్లు నడువఁగ
నెఱసి కుముదుఁ డరుగుదెంచి నృపవరుఁ గనియెన్. (ఆ. ౭.

చ. ఉఱుముచు సంత్యకాలజనితోగ్రబలాహకలీల దోఁపఁగాఁ
దఱుచగుఘోరపుంబిడుగుతండముఁ బోనిశరప్రతాప ము
క్కఱఁ దొఱఁగించుచుం గపిబలావళి ద్రుంచి కలంచె నేపున
న్నెఱకులు నొంచి బాణమయనీరధిముంచె రఘుప్రవీరులన్.
(ఆ. ౨.)

క. వెఱఁగుపడి పార్శ్వగాగము
వఱఁగినఁ గడు వెల్లనై వదనములు వ్రాలన్
దెఱఁగేది ఱిచ్చపడి ర
త్తఱిఁ దత్పరిజనము లెల్లఁ దద్దయు నంతన్. (ఆ. ౨.) 44

చ. ఎఱుఁగక తప్పుగా మెలఁగె నేనియు దానికి సైఁచి నేరుపు
ల్గఱపి ప్రియంబుతోఁ గొలువుఁ గైకొనఁగాఁ దగు మీకుఁ
బాలురుం, దెలుపలు వృద్ధులుం దమకు దెల్లము తప్పులు చేసి
రేనియు, న్మఱతురుగాని యల్గరు సదుగ్రశమాన్వితు లైన
తాపసుల్. (ఆ. ౨.) 45

మ. నెఱయం బున్నమచందురుం జెనయునీసమ్మోమునందియ్యమై
చిఱునవ్వొప్పఁగఁ జూచి నీకపులకల్చెన్నొందనిన్గ్రుచ్చియ
క్కఱ దీరం బొరి నక్కునం గరము వేడ్కం జేర్చ నీ కెమ్మై
యిన్, వఱదం ద్రోవఁగఁ జేసెనే యకట దైవం బెందుఁ
జొత్తు న్సుతా. (ఆ. ౨.) 46

చ. ఎఱిఁగితి నేను నిన్ను విబుధేంద్రుఁడ వీవు జగత్త్రయంబు
గ్రచ్చఱ భవదీయరక్షణమునంద వెలుంగుచునుండు నట్టి ని

న్నప్పుగ నేను వేడుకొన యుక్తుఁడఁ గాక మొఱంగినన్ను న, క్కఱపడి నీవు వేఁడు టది కర్జమె నిర్జితదైత్యచెప్పుమా.
(అ. 3. ప. 362.)

ఎఱ్ఱాప్రగడగారి ప్రయోగములు ముగిసెను.

ఇంక సోమయాజిగారి ప్రయోగములు.

విరాటపర్వము.

క. ఎఱిఁగెడువారికి నైనను
గఱపక తక్క రుచితప్రకారము లెల్లం
గొఱలు హితు లట్లగుట నం
దఱకును జెప్పంగవలయుఁ దగియెడు బుద్ధుల్. (అ.౧.) 48

తే. తొఱఁగువోకుండ మోకములు గఱపకుండ
బాడి దొఱఁగక యుండ నాపాటి గొల్ల
లిచ్చ మెచ్చఁగ నీదృష్టి కెక్కఁ గదుపు
నరయ నేర్తు న న్నేలుము ధరణినాథ!. (అ. ౧.) 49

సీ. పా. మెఱుమిట్లుగొని దూడ్కి పఱిపోవఁ బెఱిగి
పరిభ్రాంతి నేసెఁ గిరీటకాంతి. (అ. ౪.) 50

తే. అఱిసికొని యెన్ని భంగులనైన నతని
కెఱవు మనబారి కగపడు తెఱఁగుఁ గాంచి
యడరి బాసటయై యెవ్వ రడ్డుపడిన
మెఱపు మెఱసిన తెఱఁగునఁ దఱియుఁ జోరుము. (అ.౫.

క. అతిముతి సంగము లెల్లను
నుఱుముగ నిట్టడర నర్జునుని యమ్ములకున్
వెఱచచఱచి సూతపుత్త్రుఁడు
పఱచెఁ బుడమి యద్రువ మత్స్యపతిసుతుఁ డార్వన్. 52
(ఆ. ౫.)

ఉద్యోగపర్వము.

సీ. గీతపాదము. కొఱంత వడియెదు వారె యందఱను గెల్వ.
(ఆ. ౧.)

క. ఎఱకలు విచ్చుచుఁ దుండము
దెఱచుచు వ్రేఁగడరి సోలి తేలి వివశుఁడై
యఱచిన నోడకు మని హరి
నెఱిచక్కఁగఁ ద్రోచి యొత్తె నగయం గృపతోన్. (ఆ. 3.)

క. మఱచిరె ద్రౌపదిఁ గొలువునఁ
బఱచిన బన్నంబు ధర్మపథముం దొలఁగన్
వెఱచుట కప్పటి కది దగుఁ
జెఱచినచో వెదకవలదె చిరతరకీర్తిన్. (ఆ. ౪.) 55

క. పెఱవారి నెల్లఁ దఱిమిడి
నఱుకుదుఁ బాండుక్షితీశనందనులను రూ
పఱఁ జేయఁ జేతులాడవు
దఱుమరు నామీఁద నత్యుదగ్రత వారున్. (ఆ. ౪.) 56

## భీష్మపర్వము.

క. కొఱవియుఁ గొఱవియుఁ దాఁకిన
తెఱఁగున నర్జునుఁడు సురనదీసూనుఁడు చూ
పఱ వొగడఁ దాఁకుటయు ని
ద్దఱ దిక్కులసైన్యములును గలఁపడియె నడిన్. (ఆ. ౧.)

క. ఉఱక విరాటుబలముపై
గొఱియలపిండునకుఁ గవియుకోల్పులిక్రియఁ బి
ట్టఱఁ గవిసి నదీసూనుఁడు
నుఱుమాడె వియచ్చరులు వినుతి సేయంగన్. (ఆ. ౧.)

క. అఱవఱ లయినరథంబుల
నెఱి దప్పక పడినయశ్వనికరంబుల చేఁ
దఱచుగ గూలినకరుల
న్నిఱికొనియె న్సమరమేదినీతలమెల్లన్. (ఆ. ౨.) 59

క. మఱుతురె యాడినమాటలు
బిఱుసని పోఁ దగునె మీకు బెదరక యెదురై
తఱుముఁడు భీష్ముని గీష్ముని
నెఱుఁగరె ము న్నేను గలుగ నేలా వెఱవన్. (ఆ.౨.) 60

క. వెఱచఱచి వెగడువడి ని
వ్వెఱఁ గందెడి గురుబలంబు వీరు లతనిడ
గ్గఱ కంతనంతఁ జూడఁగ
నుఱుక నదీసుతుఁడు దాఁకె నుద్భటభంగిన్. (ఆ. ౨.) 61

క. విఱుగుట నొచ్చుట మన దెసఁ
దఱుచుగఁ జెప్పెదవు పాండుతనయులబల మే
త్తెఱ దఱుఁగక పెనఁగుట పలు
మఱుఁ జెప్పెద వకట యేమి మాయయొ దలఁపన్.(ఆ.3.)

క. అఱిముఱి గుఱ్ఱపుదడముల
కుఱికి కవలు రౌద్రరసమహోగ్రాకృతులై
నఱికిన నచ్చట రథములు
పఱపఁగ రా దయ్యె నుభయబలయోధులకున్. (ఆ.3.)

## ద్రోణపర్వము.

క. తెఱపి గొని నీవు సొచ్చినఁ
బిఱుదన సొచ్చెదము రిపులు వెల్లగిలఁగ నం
దఱిమును మా కిది యెంతయు
నుఱునట్టి వరంబు దీని నొసఁగుము పుత్రా!. (ఆ. ౨.) 64

క. పెఱికిటి నలుగులు మేనులు
నెఱివడ నెల్లెడలఁ గలయ నివిరితిని హరుల్
తఱి నీళులు ద్రావక తె
ప్పిఱి వెట్లొకొ శత్రుసైన్యభీకరమూర్తీ. (ఆ. 3.) 65

క. ఎఱిఁగినఁ జేఱుడు చెఱుచుట
యెఱుకమెయిన్ మనకు దైవ మిచ్చినసిరి యి
ట్లఱిమిన యాలోఁ గ్రక్కున
నఱుకు మితఁడు దెగిన మనమునగిపిడ దెగున్. (ఆ. 3.)

చ. అఱిముఱిఁ ద్రెళ్ళెఁ దేరులు గజావళి గూలెఁ దురంగమాంగ
ము, ల్గిఱికొనియె న్మహీ న్నటులు లెక్కకు మిక్కిలి సేన
పాడుగా, నుఱుమయి రప్ప గృష్ణుఁడు నినాదము భూగగ
నాంతరంబునన్, దఱుచుగ నొత్తె నిర్మథితదానవసైన్యముఁ
బాంచజన్యమున్. (ఆ. 3.)

మ. విఱిగెం బెక్కురథంబు లొక్కమొగి నుర్విం గూలె శుండా
లముల్, దఱుచై రాలెఁ దురంగమావయవసంతానంబు లిం
తింతలై, కుఱుకు ల్గట్టె భటాంగకంబులు రణక్షోణిం బ్ర
వాహంబులై, పఱచె న్నెత్తురు భూతకోటివిహరింపన్ బ్రస్తు
తింపన్ సురల్. (ఆ. ౪.)

క. మఱియు నతని మెయిఁ బాణము
లఱువది గీల్కొలుప నాబృహన్నల త్రుండే
డ్తెఱ నూతు నొంప నాతం
డఱిముఱి నారాచతతుల నవ్విభుఁ బొదివెన్. (ఆ. ౪.) 69

విరాటపర్వము.

చ. పరిచనుదెంచె గోగణముఁ బట్టె నన న్విని పిన్నగాన మీఁ
దరయక రాజనందనుఁ డహంకృతిమైఁ జనుదెంచి సైన్యవి
స్ఫురణముఁ జూచి భీతిఁ దనబుద్ధి గలంగినఁ బాఱఁ జొచ్చె ని
ప్పురుషుని శౌర్యసంపదయు భూరిబలంబు నెఱుంగఁ డేమియున్
(ఆ. ౪.)

పరిచను దెంచె ననగాఁ గాలరులు వచ్చె ననుట. యిది రేఫ
మము ప్రవర్తించును.

శాంతిపర్వము.

చ. పరిమెయిఁ బాఱి వాని గని పట్టి వెసన్ బెడకేలు గట్టి తె
చ్చి రసురభర్త నూచి యిటు సేరఁగ దేవల దీకృతఘ్ను నిం
బొరిగొని వేతినుం డనినఁ బోకడమాలిన వారమయ్యు యీ
దురితశరీరముం దినఁగఁ దోసము మాకని వార లొల్లమిన్.
(ఆ. 3.)

పెరుగుట యన్న రేఫ యగుటకు:—

స్త్రీపర్వము.

క. పెరుగుట ప్రగ్గుట చపలం
బొరయుట యరుచంబుగాఁగఁ బుట్టుట సావం
బెరయుట పాయుఁ బదార్థో
త్కరములనైజ మది యెట్లు దప్పింప నగున్. (ఆ.౧.) 72

ఆందే.

లయవిభాతిపాదము.
పెరుగగ నిజాంగములు సరభసపరిస్ఫురణ
మరుదుగ జనావలులు నిరుపమవిడంబ. (ఆ.౧.) 78

చ. కరమున నున్న శూలమునఁ గ్రమ్ము మెఱుంగులు శత్రుసైన్యభీ
కరములుగాఁ గజాశ్వభటకాయములం గుది గ్రుచ్చినట్లుగాఁ

జేరుచుచువచ్చువానిఁగురుసింహుఁడుచూచిమదాంధసింధురో
త్కరరభసాతిభీషణముగాఁ గవిసెం బటువిక్రమోద్ధతిన్.
(ఆ. 3.)

౨. లక్షణము.

క. మనముననుమనమునం దన
మనమున యం దనఁగ మఱియు మనమం దనఁగా
దనరారి పెక్కుఁ దెలుఁగుల
బనిగొను సీసప్తమీవిభక్తులు కృతులన్. 75

మనమున మనమునందు అను రెండుశబ్దములుస్పష్టములే.
మనమునయందు మనమందు ననువాని కుదాహరణములు
తెలుపఁబడును.

ప్రయోగము, అరణ్యపర్వశేషము-శంభుదాసు.

చ. ఉరమునయందుఁ గన్నులు పృథూదరదేశమునందు నోరు.

నైషధము-శ్రీనాథుఁడు.

మ. ఒకరత్నంబు విదర్భదేశమునయం దుద్భూతమై పార్థివ
ప్రకరంబుం భ్రమియింపు చున్నయది. 77

ఉద్యోగపర్వము - సోమయాజి.

స్రగ్ధర......................................బాహా
దండంబిందొప్పఁశుంభద్గదజడియుచురౌద్రంబుగాఁదోఁచినన్
(ఆ. ౧.)

ఆముక్తమాల్యద - రాయలు.

ఉ.....................................య
ప్పిన్నది రంగమం దయినపెండిలి సెప్పుము. (ఆ.౧.౧౩.) 79

౩. లక్షణము.

క. సేవింతు రనెడిచోటను
సేవిం త్రని యొక్క వేళఁ జెప్పిన జెప్పం
గా వచ్చును కబ్బంబుల
సేవింత్రు నిలింపు లిందుశేఖరు ననఁగన్. 80

ప్రయోగము, ఆదిపర్వము-నన్నయభట్టు.

ఆ.వె. తగిలి రుజయుఁ జరయు దైవవశంబున
నయ్యె నేని వాని ననుభవింత్రు
గాక యెఱిఁగి యెఱిఁగి కడఁగి యారెంటికి దే
కొందురయ్య యెట్టి కుమతు లైన. (ఆ. ౩.) 81

౪. లక్షణము.

క. మహితవహాలంతప్రథమా
బహువచనాంతాక్షరములపై నిలుపఁ దగున్
బహుళాకారాంతపదో
దహితప్రథమావిభక్తినియతిఁ దెలుఁగునన్. 82

వ. అకారాంతపుల్లింగప్రథమావిభక్తివలెనిలుపవలెననఁగా:—
అకారాంతశబ్దము రామశబ్దము, దీనిమీఁదఁ బ్రథమావి

భక్తినిలిపిన రాముఁడు, తకారాంతశబ్దములకుఁ బరీక్షి తుఁడు, దకారాంతశబ్దమునకు గోత్రభిదుఁడు, సకారాంత శబ్దమునకు ఏతాదృశుఁడు, బహువచనములం దేతాదృశులు, ఇటువలెనేయనుకశబ్దములకుఁ గూర్చునది. 83

న. లక్షణము.

తే. తొడఱి యాంధ్రవిభక్తులతోడఁ గలసి
సంస్కృతసమాసములఁ గొన్ని జగతిఁ బరఁగు
స్థిరభుజబలంబున జితత్రిపురుషుఁ డంబి
కామనోవల్లభుం డనుకరణి ధరణి. 84

ప్రయోగము, ఆదిపర్వము - నన్నయభట్టు.

చ. ఫలపవనాంబుభోజనకృశవ్రతతృప్తులఁ జేసి చూడ దు
ర్బలతనులయ్యు బ్రాహ్మణు లపారతపోబలసంపద న్మహా
బలయుతు లట్టివారలకు భృత్యుల కెన్న నసాధ్య మెందులన్
గలదె చరాచరాఖిలజగంబులఁ బెద్దలుఁ గారె చూడఁగన్.

అందునను.

ఆ.వె. పరగ నన్ను సాల్వపతి వరియించినఁ
దండ్రిచేతఁ బూర్వదత్త నైతి. (ఆ.ర.) 85

నైషధము - శ్రీనాథుఁడు.

ఉ. కాంచిరి నిర్జరేశ్వరు లఖండితరూపవిలాససంపదన్
వంచితపంచబాణుఁ డగువాని సమంచితసారథీరతన్

గాంచనభూధరంబునకు గాదిలినెచ్చెలి యైనవాని ని
ర్వంచితదానశక్తి సురరత్నముఁ బోలెడువాని నైషధుꣳ.
(ఆ. 3. ప. ४०.)

ఆదిపర్వము–నన్నయభట్టు.

ఉ......................................................గాం
గేయభుజాశ్రయంబున నికృత్తసమస్తవిరోధియై. (ఆ.౫.) 88

(అందే).

ఉ. వీకను నశ్వమేధములు వేయొనరించిన ధర్మశీలుఁ డి
క్ష్వాకుకులోద్భవుండు బలవంతుఁ డనంతయశుం డవార్యవి
ద్యాకరుఁడుత్తముండు యువనాశ్వుఁ డపత్యము లేమిచేసిదుః
ఖాకులుఁడై ప్రధానవరులందు సమర్పితరాజ్యభారుఁడై.
(ఆ. 3.)

(అందే).

క. ఘనుఁ డీపార్థుఁడు నావల
నను దివ్యాస్త్రప్రయోగనైపుణ్యుండై
దనుజుల నివాతకవచుల
ననిఁ జంపి సురాళికిం బ్రియం బొనరించెꣳ. (ఆ.४.) 90

౬. లక్షణము.

తే. కడల ముత్త్వంబు గలతెన్గునుడువు లోలి
రహిని దేవమనుష్యపరంబు లైన

ముత్వములఁ బాసి దగ దుత్వముల భజించు
బల్లిదుం డక్కజుం డనుభంగి శర్వ!. 91

ప్రయోగము, అరణ్యపర్వము-నన్నయభట్టు.

సీ.పా. చంపె నాగాయుతసత్త్వుఁ జరాసంధు
నెక్కటి నోర్చిన యక్కజుండు. (అ. ౫.) 92

అరణ్యపర్వశేషము - శంభుదాసు.

క. పట్టువడినసుగ్రీవుని
కట్టెదురుగ వచ్చి యడరి కలుషితమతియై
దట్టుఁడు లక్ష్మణుఁ డసురను
బిట్టేచెను పిడుగువోని పృథుబాణములన్. (అ. ౭. 93

విరాటపర్వము-సోమయాజి.

ఉ. ఆవల వచ్చునాపదల కన్నిఁటి కోర్చి లతాంగిఁ గూర్చి కా
కీవెడమాటల న్మరలఁ డెన్నివిధంబులఁ జూపిచెప్పినం
గావలుఁడైన వీఁడు దగు కార్యము వట్టునె వీని కెమ్మెయిం
జావు నిజంబు మన్మథునిశాతశరంబుల నైన నక్కటా. (అ. ౨.)
ఇటులనే, బెట్టిదుఁడు, బల్లిదుఁడు, నెయ్యుఁడు, ఉక్కి-
వుఁడు. బెట్టిదుఁ డనఁగా బెట్టిదమైనవాఁ డనుట. 95

౭. లక్షణము.

క. పోలగ నెల్లిద మనుచో
నేలిద మని యొక్కవేళ నిడఁ దగుఁ గృతులన్

భాలాక్షు త్రిపురవిజయం
బేలిద్దమె వినుతి కెక్క నిల ననుమాడ్కిన్. 96

ప్రయోగము, ఆదిపర్వము - నన్నయభట్టు.

క. బాలుఁ డని తలఁచి రిపుతో
నేర్పడముగఁ గలసి యునికి యిది కార్యమె యు
త్కీలానలకణ మించుక
చాలదె కాల్పంగ నుగ్రశైలాటవులన్. (ఆ.ఽ.) 97

౮. లక్షణము.

క. తినుచుండెఁ దినుచు నుండెం
దనకిచ్చెను దనకునిచ్చె ధర్మువు ధర్మం
బును ప్రాఢిమంబు ప్రౌఢిమ
యొనరంగన నొనరఁగ నన నుభయము జెల్లున్. 98

౯. లక్షణము.

తే. అనక నాక మీరీరును, చనునె చన్నె
భయపడి భయంపడి, మఱియు భయముపడియు
నుమ్మలిక యుమ్మలిక మును నూర్ధ్వరేతుఁ
డూర్ధ్వరేతసుం డని చెప్ప నొప్పు గృతుల. 99

౧౦. లక్షణము.

[1]తే. ఎఱుకగలవారె యనుచోట నెఱుకగలరె
యిట్టివారె యనెడు చోట నిట్టిరె యగు

1 ముద్రితప్రతియం దీపద్యమునకు ముందుగ. తే. అవని రెండవ

సేయఁగలవారె యనుచోట సేయఁగలరె
యనుచు లోకప్రసిద్ధోక్తి యగుట శర్వ. 100

ప్రయోగము, సభాపర్వము—నన్నయభట్టు.

సీ. చనుదెంచి సురరాజసన్నిభు నాతనిఁ
జూచి యచ్చెరుపడి శూరు లెందు,
నీయట్టిరే కురునృపవర పర్యాప్త
మయ్యె నీవిజయవిఖ్యాతిశయము. (ఆ. ౧.) 101

విరాటపర్వము—సోమయాజి.

ఉ. పా........సతీజన మిట్టిదె రూపసంపదన్. (ఆ.౧.) 102

అరణ్యపర్వము—వాగనుశాసనుఁడు.

క. అమిత మగునీదుతపమును
హిమ నెఱుఁగక యిట్లు చేసె నిది దీని సహిం
పుము దయ మతై న్యనిరో
ధము వాపుమ యెఱుకగలరె యబలలు ధరణిన్. 103
(ఆ. 3.)

క అలయక నేఁడులు గడుఁబె
క్కులు జీవించుట నెఱగలుగుటయుం గడువృ

---

మూఁడవ యనుపదముల, కచ్చుయతిఁ గూర్పఁ జెల్లు రెండవసురద్రు, మంబు భక్తుల కంబికామానసాంబు, జారుఁ డిందుశిఖామణి యన్నయట్లు. ప్రథమ తరంగము ౨౭ లక్షణము చూడుఁడు).

ద్ధులలక్షణమే జ్ఞానము
గలఁడేనియు బాలుఁడైనఁ గడువృద్ధుఁ డగున్. (ఆ.3.) 104

జ్ఞానము గలఁడేని యనఁగాఁ గలవాఁడే యనుట.

ద్రోణపర్వము-సోమయాజి.

క. గురుకులభక్తుఁడు దారుఁడు
గరుణగలఁడు శౌర్యస్థైర్యగాంభీర్యధురం
ధరుఁడు మొగమోడు నాసుర
వరపౌత్రుని లేమి కోర్వవచ్చునె చెపుమా. (ఆ. ౨.) 105

అరణ్యపర్వశేషము-శంభుదాసు.

శా. ద్యూతవ్యాజమునన్ సభాంగణములో దుర్యోధనుం డట్లు
దు, ర్నీతిం గూడి యొనర్చినట్టి యఘముల్ నిష్కంపధైర్యో
న్నమ, చ్చేతస్సారుఁడ వైన నీకొకనికిన్ జెల్లెన్ సహింపంగ
వి, ఖ్యాతక్షాంతులు లేరె ధార్మికులు నిక్కం బిట్టిరే యెవ్వ
రున్. (౪. ౮.) 106

౧౧ లక్షణము.

తే. చిగిరిచెఁ జిగిర్చెఁ జిగిరించెఁ జివిరిచె నన
మనిచె మంచెను వినిపించె వినిచెననియుఁ
గ్రుమ్మరిచెఁ గ్రుమ్మరించెఁ జేకూరె ననుచుఁ
జేకుఱె నటంచుఁ జెప్పంగఁ జెల్లుఁ గృతుల. 107

౧౨ లక్షణము.

తే. అంతమాత్రం బనంగను నంతమాత్ర
యనఁగఁ జైద మనం జైది యనఁగఁ జెల్లు

నాఁటఁ గోలె యనంగను నాఁటఁగోలె య
నంగఁ జెల్లును గృతులం దనంగమథన. 108

ప్రయోగము, ఆరణ్యపర్వము—నన్నయభట్టు.

సీ.ఆ.వె. అవనినాథ! గంగయందుఁ గన్యాకుబ్జ
పురమునందు నొందఁ బుట్టినట్టి
హయసహస్ర మమలమై నాఁటఁగోలెను
నశ్వతీర్థమనఁగ నయ్యె నిదియు. (ఆ. ౩.) 109

ఆరణ్యపర్వశేషము-శంభుదాసు.

ఉ. పుట్టినయాఁడునాళ్లుగోలె పొంపిరివోయి జగంబులన్నియున్
పట్టుఁడవై జయించితి ముదంబున నీదుమహత్త్వ మెంత
యుం, జిట్టలుగాదె యిట్టియవిజేయుఁడ వింద్రపదంబు నీక
కాఁ, బట్టము గట్టి యేలుము గృపన్ మము నెల్లను వహ్ని
సంభవా. (ఆ. ౫) 110

౧౩ లక్షణము.

తే. పాఱుఁ దల్లుఁడు తమ్ముఁడన్ పదములోలిఁ
దగ సమాసంబులైన దుత్త్వములు పాయు
నల్లువాండ్రన పాఱువాండ్రనఁగఁ దమ్ము
గుఱ్ఱలనఁ దెన్గుపదములు కొన్ని యిట్లు. 111

గద్యము. ఇది శ్రీమదశేషమనీషిహృదయంగమమృదుపదనీరంధ్ర
శుద్ధాంధ్రరామాయణఘటనావైదుషీధురంధర రాడిదము
బాలభాస్కరతనూభవ సరసకవిత్వవైభవ సౌజన్యనిధాన
సూరయాభిధానప్రణీతంబైన కవిసంశయవిచ్ఛేదనం బను
లక్షణంబునందు ద్వితీయతరంగము.

శ్రీ ర స్తు.

# కవిసంశయవిచ్ఛేదము.

## తృ తీ య త రం గ ము.

---

### తద్భవపదలక్షణము.

సీ. అఇఉలా నిడుద లే ఐలునో ఔలును
వర్గాదిమతృతీయవర్ణకములు
యరలవల్సాఁగూడ నైదైదు లక్కర
ములు గల్గు శుద్ధాంధ్రములకు నౌఁ
చజలు లే వవి రెండుచజలగు నైదౌల
కై యవులగును ద్విత్రైకవర్ణ
ములు విడియిఋవర్ణము లగును (1) నెఱసున్న
లఱసున్నలగు నొక్కయవసరమున
తే. వర్ణములనైన మాత్రలవలన నైన
వికృతితద్భవమునకుఁ గావింపవలయు
నదియ ప్రాకృతరీతినైయు యతిశయిల్లు
నీనిపద్ధతు లెఱిఁగింతు వినుఁడు దెలియ. 1

తే. (1)గిలుక సుడి సున్న క్రారయుఁ గిత్వ దొలఁగు
(2)క్రార మొక్కొక్కచోఁ దొలంగకయ యుండు

(3)హ్రస్వవర్ణంబులగును దీర్ఘాక్షరములు
నను̆గు లగు క్రిందిమీఁదిసంజ్ఞాక్షరములు. 2

తే. (1)ద్విత్వవర్ణంబులకును మీఁదిదియయుండ
క్రిందిదియ యొండెఁ దొలఁగును (2) రెండు డుము
లొక్క కొన్నిపదంబుల కురగభూష
(3)కలుగు బంధుత తటవర్గములకు శర్వ. 3

సీ. (1)అ(2)ఇ(3)ఉ(4)లేకారంబు లాదేశములు ముబు
లాగమంబులు ప్రథమైకవచన
మున(5)కేత్వము లఘుత్వము భజించు దానికి
నాదేశ మయ యగు నలికనేత్ర
(6)యిరి(7)యిఱ(8)ముఱ(యిడి)(9)యేఱు లాదేశంబు
లగు గొన్నిపదముల కయుగనేత్ర
పొల్లు లోను పదాంతహల్లులు పరమేశ
(10)హాయల కాదేశము లచ్చు లగును

తే. (11)బొల్లుద్విత్వంబు లాగమంబులకు శబ్ద
సరళతకుఁ గొన్నియెడలను జంద్రమౌళి
(12)తద్భవము దేవమనుజశబ్దంబు లైన
నుడుగు నొక్కచోట డుమాగమంబు. 4

తే. (1)ధర యథాపూర్వవర్ణశబ్దప్రతతికి
నోలి గొన్నిటి కాదేశ ముత్వమగును

తద్భవం బశ్వొభక్తే గ్రకతశా భజించు
తఱుదుగా దీనిపద్ధతు లెఱుఁగవలయు. 5

సీ. (1)వర్గంబుల ద్వితీయవర్ణ(2)చతుర్థవ
ర్ణములు తదాదివర్ణత భజించు
(3)లళనణలకు రేపలకు దథదధలకు
టనలకాదేశంబు డత్వమగును
(4)ఊాలకుఁ జసలు కకారంబు చేకూరు
(5)శషచలకెల్లను సత్వమగును
(6) కత్వహాత్వములకు యత్వమాదేశమా
(7)జ్ఞణలల నత్వంబు సంభవించు
తే. వరుస(8)తచ(9)రల(10)చస(11)టడ(12)వప(13)నణలకు
(14)కగల కన్యోన్యసంప్రాప్తి గలుగుచుండు
యతులకును బలెస్వరైక్య మగును దఱచు
(15)నణమలు తదాదివర్ణబాంధవము గాంచు. 6

క. (1)మత్వమునకు వత్వంబగు
వత్వమునకు గత్వపత్వబత్వంబు లగుశా
ఖత్వంబు వరున కత్వము
గత్వం బగుచుండు శైలకన్యాభరణా. 7

క. (1)ఋత్వమునకు (నిత్వమ్మును)
నేత్వము సిద్ధించు (2)నోత్వ మెసయును నుత్వం

(3) శౌత్వమునకు నోత్వంబగు
(4)నైత్వం బేత్వమగు సుమశరాసనమథనా. 8

తే. (1)హాజబలకు బిందుపూర్వక మయ్యె నేని
గత్వ మాదేశమగుచుండు కాలకంఠ
(2)యత్వమునకు నాదేశము జత్వమగును
(3)నూష్మ లంతస్థలును భేద మొందకుండు. 9

తే. (1)అచ్చులకు వత్వ మాదేశమగును (2)రిత్వ
మగును బుత్వంబు (3)మఱి విభక్త్యేకలోప
ము లగుపదములు తద్భవంబు లగుఁ గొన్ని
(4)కొన్ని మాత్రికవికృతు లగు స్మహేశ. 10

తే. (1)కలుగుబంధుత్వ మనునాసికలకు నెపుడు
(2)వగవవర్ణంబు లేకభువమున జెలఁగు
(3)తాలకును యాలు జనియించు నీలకంఠ
(4)యదుకఁబడు క్రార లాకకొన్ని పదములకును. 11

## ఉదాహరణములు.

౧ (1) సెఱసున్నలఱసున్నలవును.
తరంగములు-తరఁగలు
కాంత-కాఁత

౨ (1) గిలుక, సుడి, సున్న, క్రాగ
యు, కియ్యా, దొలఁగు నెటువలె
ననిన:—

వర్తి-వత్తి
మృదువు-మెదువు
ఏకాంతము-ఏకతము
ధాత్రి-దాది
మాణికము-మానికము
(2) క్రార యొక్కొక్కచో.

డొలఁగకయ యుండు.

ప్రౌఢ-ప్రోడ

(3) హ్రస్వవర్ణంబులగును దీర్ఘాక్షరములు.

కస్తూరి-కస్తురి

3 (1) ద్విత్వవర్ణంబులకును గ్రింది దియయొండెమీఁదిదియయొండె చెడు నన్నందులకు:

స్నిగ్ధము-నిద్దము

స్వామి-సామి

(2) ఉండుముల్లుం జెందు కొన్ని పదములకు:

ఒక్క-ఒక్కఁడు

నాణె-నాణెము

భరశబ్దము-బరువు

(3) బంధుతతటవర్ణములకు.

చిత్రములు-చిట్టలు

ఖడ్గము-కత్తి

౪ (1) యువతి-ఉవిద

నిశ్రేణి-నిచ్చెన

చష్కలి-చక్కలము

జ్ఞాని-జాణ

వీనికి అకారమాదేశము.

(2) కాకము-కాకి

కుద్దాలము-గుద్దలి

నీవారము-నివ్వరి

ధక్క-దక్క

శృంఖల-సంకిలి

చంపకము-సంపంగి

మానుషశబ్దము-మానిసి

కూష్మాండము-గుమ్మడి

పిష్టము-పిండి

శ్రవశ్శబ్దము-చెవి

ద్వయము-దోయి

లాంగలము-నాగలి

మృత్యువు-మిత్తి

ఖర్జువు-గజ్జి

పశువు-పసి

ఖడ్గము-కత్తి

ద్వీపము-దీవి

రాక్షసుఁడు-రక్కసి

తాళము-తాడి

ఖట్వా-కంకటి

సురత్రాణశబ్దము-సులతాని

వీనికి యికారమాదేశము.

(3) అయథావ్యార్వాక్షరములమీఁదను ఉత్వాదేశమువచ్చును.

యామము-జాము

వైద్యుఁడు-వెజ్జు

కాచము-గాజు

రాజన్-రాజు

తేజము-తేజు

భుజంగము-బొజంగు

పురము-ప్రోలు

ఏకశబ్దము-ఎక్కు

దర్వి-తెడ్డు

కాలము-కారు
స్తంభము-దుబ్బు
సత్వము-సత్తు
జంగముఁడు-జంగము
కుబ్జశబ్దము-గుజ్జు
వేత్రము-బెత్తు
వయస్తపోమన శ్శబ్దములమీఁద { వయసు, తపసు, మనసు }
యోధు-జోదు
అంఘ్రి-అడుగు
గర్భము-కడుపు
సంధి-సందు
కంఠము-గొంతు
స్తనము-చన్ను
భటుఁడు-బంటు
తిలము-నువ్వు
స్థలము-తావు
బీజము-విత్తు
(4) ఏకారాదేశమువచ్చినందులకు:
దండము-దండె
వీణ-వీణె
పట్టము-పట్టె
ముస్త-ముస్తె
మల్లి-మల్లె
అయథాపూర్వాక్షరములమీఁద :
త్రికము-తిగె
సంధ్య-సందె

జాలము-జాలె
వర్ణము-వన్నె
కన్య-కన్నె
చిహ్నము-చిన్నె
కాష్ఠము-కట్టె
ముద్ర-ముద్దె
విద్య-విద్దె
ప్రజ్ఞ-పగ్గె
దీపము-దివ్వె
గద-గదె
భోజనస్త్రీ-బోనకత్తె
(5) ఏత్వమునకు యియాదేశము:
వన్నె-వన్నియ
కన్నె-కన్నియ
(6) ఇరి:—
సాక్షి-సాకిరి
(7) ఇరము: —
భిక్ష-బికిరము
(8) ఉవాదేశము
అర్ఘ్యము-అగ్గువ
సత్వము-సత్తువ
త్యాగము-తెగువ
పర్వము-పండువ
వస్త్రము-వలువ
హింగు-ఇంగువ
కుల్య-కాలువ
(9) ఏరి:—
దేవి-దేవేరి

(10) హంస-అంచ

యశము-అసము

(11) రొట్లు ద్విత్వంబులాగమం
బులగు శబ్దసరళతకు ఎటువలె
ననఁగా:—

కేతకి-గేదంగి

(దీనికి బిందుప్రాప్తి.)

లాక్ష-లక్క

(దీనికి ద్విత్వప్రాప్తి.)

(12) దేవమనుష్యశబ్దములు దద్భ
వమైతే దుఃజాగమునొన్నిటికిలేదు.

కొండవీటిజంగము

జోఁదు (ఇటువలెనే.)

గ (1) యథాపూర్వాక్షరములమీఁ
ద నుత్వాదేశమువచ్చును.

వృద్ధశబ్ద-వృద్ధు

మూర్ఖశబ్దము-మూర్ఖు

దుష్టశబ్దము-దుష్టు

దుష్టశబ్దము-ధూర్తు

మూకశబ్దము-మూకు

పన్నీరము-పన్నీరు

రూపము-రూపు

కళంకము-కళంకు

మీనము-మీను

నాదము-నాదు

వాదము-వాదు

వర్గము-వర్గు

శీతము-శీతు

పట్టము-పట్టు

అంగము-అంగు

స్థలము-తావు

ఉ (1) వర్గద్వితీయాక్షరములకు వర్గ
ప్రథమాక్షరప్రాప్తి.

ముఖము-మొకము

సఖి-సకి

సుఖము-సుకము

శిఖ { సిక / సిగ } వికల్పము.

ఇచ్ఛ-ఇచ్చ

పాఠ-పాట

పంఠి-పొంటి

పీఠము-పీట

కథ-కత

వ్యథ-వెత

గ్రంథి-కంతి

స్థిరము-తిరము

స్థూలము-తోరము

ఫలకము-పలక

(2) చతుర్థవర్గములకు తృతీయ
వర్గప్రాప్తి.

ఘని-గద్ది

ఝంఝూటము-జంజాటము

ప్రౌఢ-ప్రోడ

బుద్ధి-బుద్ధి

వృద్ధశబ్దమునకు- పెద్ద

ప్రభ-ప్రబ

(3) న ణ ళ ల ర త థ ద ధ ట డ లకు డత్వాదేశము వచ్చినందుకు:
అంగణము-అంగడి
ప్రేంఖణము-పెంకడము
గ్రామణి-గామిడి
ముకుళము-మొగడ
నారికేళము-నారికడము
ప్రవాళము-పవడము
వకుళము-పొగడ
సంగరము-జగడము
ప్లవము-పడవ
పతాక-పగడ
తంతువు-త్రాడు
పృథివి-పుడమి
వర్ధకి-వడ్రంగి
శ్రద్ధ-సడ్డ
వృద్ధి-వడ్డి
మేధి-మేడి
అటవి-అడవి
జట-జడ
మంటపము-పండపము
ఘాటి-దాడి
కర్ణాటము-కన్నడము
ప్రౌఢ-ప్రోడ
(4) క్షకారమునకు జకకలు వచ్చినందుకు:—
లక్ష్మి-లచ్చి
ఇక్షు-ఇంచు
క్షేమము-సేమము
సూక్ష్మము-సైకము
లాక్ష-లక్క
పక్షి-పక్కి
దక్షిణము-దక్కినము
యక్షులు-జక్కులు
పరీక్షించి-పరికించి
క్షారము-కారము
ద్రాక్ష-దాక
(5) శ ష చలకు సత్వప్రాప్తి:—
శాల-సాల
ఆశ-ఆస
దిశ-దెస
ఆకాశము-ఆకసము
ఆపోశనము-ఆపోసనము
శుల్కము-సుంకము
శలాక-సలాక
రోషము-రోసము
ఈర్ష్య-ఈరసము
దోషము-దోసము
వేషము-వేసము
భాష-బాస
విషము-విసము
నిముషము-నిముసము
మషి-మసి
(6) కవాలకు యత్వాదేశము:—
దీర్ఘిక-డిగ్గియ
మల్లిక-మల్లియ

ఘటికాయంత్రము-గడియారము
స్నేహము-నెయ్యము
సందేహము-సందియము
(7) జ్ఞణలలకు నకారమాదేశము:
యజ్ఞము-జన్నము
ఆజ్ఞ-ఆన
ఆజ్ఞప్తి-అనతి
సంజ్ఞ-సన్న
విజ్ఞాపనము-విన్నపము
జ్ఞానము-నాణెము
గుణము-గోనము
ద్రోణి-దోని
పూర్ణిమ-పున్నమ
శాణ-సాన
త్రిలింగము-తెనుఁగు
లాంగలము-నాఁగలి
లజ్జ-నాన
(8) తవర్గమునకు చవర్గము చవర్గమునకు తవర్గమాదేశము:—
చింత-చింత
భూతము-బూచి
సూచి-సూది
గుచ్ఛము-గుత్తి
జాతి-జాజి
ప్రాంతము-పజ్జ
రథ్యము-రచ్చ
ప్రతిశబ్దము-ప్రేత
కత్యము-క్రంత
తిక్తము-చేదు
త్యాగము-చాగ
చిరశబ్దము-తడపు
తరుశబ్దము-చెట్టు
బీజము-విత్తు
(ఇటువలెనే)
(9) రేఫలకారములకు:—
క్రూరుఁడు-కూళి
స్థూలము-తోరము
అగురు-అగులు
పాత్రము-పల్లెము
కర్తళము-కత్తెర
గంధర్వుఁడు-కత్తళుఁడు
(10) చసలకు:—
నారాచము-నారసము
హంస-అంచ
(11) టడలకు:—
జట-జడ
కరండము-కరాటము
(12) వపలకు:—
శవము-శపము
ద్రుపది-ద్రోవది
(13) నణలకు:—
విజ్ఞానము-విన్నాణము
శాణము-సాన
(14) కగలకు:—
ద్వికము-దుగ
భోగము-పోక

(15) ణనలకు వర్గసంబంధము కలదు:—

అంగణము-అంగడి

తిలము-నువ్వు

మృత్తు-మన్ను

మృదువు-మిన్న

అంబ-అమ్మ

తాంబూలము-తమ్ములము

౭ (1) మత్వమునకు వత్వప్రాప్తి:-

హిమము-ఇవము

క్రమము-క్రవము

శ్యామంతిక-సేవంతి

౮ (1) ఋత్వమునకు నేత్వము:—

నృత్యము-నెత్తము

(2) ఉత్వమునకు నోత్వము

కులము-కోలము

కుద్యము-గోడ

కుంతి-గొంతి

తుండము-తొండము

(3) ఔత్వమునకు నోత్వప్రాప్తి:

క్రౌంచము-కొంచ

(4) ఐత్వమునకు నేత్వము:—

వైరము-వేరము

౯ (1) హాజులకు గకారము:—

సింహము-సింగము

సింజిని-సింగిణి

శంఖళము-గొంగళి

(2) యకారమునకు జకారమా దేశము:—

యోగి-జోగి

ద్యూతము-జూదము

యౌవనము-జవ్వనము

యముఁడు-జముఁడు

యత్నము-జతనము

యంత్రము-జంత్రము

(3) ఊష్మలంతస్థములును భేద మొందకుండు:—

కుశలము-కడవ

గుహా-గవి

గృహము-గివము

కుటీరము-గుడిసె

శేఫాలిక-వావిలి

వైశ్యాలు-దేరులు.

(4) అంతస్థలకన్యోన్యమాదేశమౌను:—

తిత్తిరము-తీతువ

కహ్లారము-కలువ

కిరీటి-కవ్వడి

హేయము-ఏవము

వర్తులము-వట్రువ.

౧౦ (1) అచ్చులకు వత్వాదేశము:-

అన్నము-వణ్ణము

అశ్వము-వారువము

ఉష్ణము-వెచ్చ

ఓఢ్రశబ్దము-వడ్డె

ఆఖేటము-వేట
ఉత్కృష్టము-వెక్కసము
(2) ఋత్వమునకురిత్వాదేశము:-
ఋక్షము-రిక్క
(3) విభక్త్యేకలోపములు:—
పనసః-పనస
(ఇటులనే)
కుండః-కుండ.
మాత్రైకవికృతి
కులము-కొలము.
౧౧(1) కలుగుబంధుత్వమును నాసి
కలకునెల్ల:—
ద్రోణము-తూము
ద్రోణశాకము-తుమ్మి
ఫణి-పాము
సంజ్ఞ-సన్న
రాజ్ఞి-రాణి
తూణము-దొన.
(2) వర్ణలోపము లెటులననిన:—
చక్రవాకము-జక్కవ
పున్నాగము-పొన్న
కపోతము-గువ్వ
పారావతము-పావురము
కాననము-కాన
తామరసము-తామర
దేవాలయము-దేవళము
ఖలీనము-కళ్లెము
పలాలము-పొల్లు

పల్యాయనము-పల్లానము
పటోలి-పొట్ల
ఆతపము-ఎండ
హింతాలము-ఈదు
ఉపరిగేహము-ఉప్పరిగె
కులాలము-గూడు
పరాగము-పొడి
కలకంఠి-కలికి
ఆర్జవము-ఆరజము
సోమయాజి-సోమాసి
వల్మీకము-పుట్ట
యౌవనాళము-జొన్న
నైపుణ్యము-నేర్పు
చాతుర్యము-చదురు
మరిమ్రుచశబ్దము-మ్రుచ్చు
కందళము-కందు
అంచలము-అంచు
విషమము-వేసి
సంతాన-సంతు
ప్రాచీనము-ప్రాఁచి
కుక్షిత్థము-కొల్లి
ఖదిరము-కాచు
(మధ్యమవర్ణలోపములు)
కుక్కుటము-కోడి
వార్తాకము-వంగ
సంకేతము-సంత
కలహము-కయ్యము
కబళము-కడి

నియమము-నేమము
ధవళము-తెలి
పాండురము-బొల్లి
అమావాస్య-అమాస
పణ్యాహారము-పన్యారము
ఉపహారము-ఉపారము
పాయసము-పాసము
బిడారము-పిల్లి
కూబరము-గుడ్డము
కషాయము-కావి
కరవీరము-గన్నేరు
చతుర్థి-చవితి
చతుష్కము-చౌకము
శాశ్వతము-సతము
కాహళి-కాళి
జీవితము-జీతము
ధమ్మిల్లము-తురుము
వృషభము-గిబ్బ
వధూటి-పెంటి
కుంభకారుఁడు-కుమ్మరి
స్వర్ణకారుఁడు-సొన్నారు
(మాత్రాధిక్యము.)
చంద్రమశ్శబ్దము-చందమామ
లోధ్రశబ్దము-లొద్దుగు
దంభశబ్దము-దబ్బర
దేవశబ్దము-దేవర
వేణీశబ్దము-వేనలి
పశ్చిమము-పడమర

శూర్పనఖ-చుప్పనాతి-చుప్పనా [క
ఝురసి-చేతరాసి
పణము-పన్నిదము
కర్ణైకగ్రహణములు.
రాత్రిశబ్దము-రే, రేరేడు.
రాజశబ్దము-రా, రారాజు
పుష్పశబ్దము-పూ, పూఁబోడి
వ్రజశబ్దము-వ్రే, వ్రేపలె
తుపశబ్దము-తుమ్ము
అస్త్రము-అమ్ము
గ్రహము-గాము
ముఖము-మోము
వృషభము-గిబ్బ
(రూపభేదములు.)
కర్పూరము-కపురము, కప్పురము, కప్రము
గంబురము-గంబూర, గంబుర, గంబూరము, గంబురా
అద్భుతము-అబ్బురము, అబ్రము
సంతోషము-సంతసము, సంతోసము
పర్వము-పరువము, పబ్బము, పండువ
త్యాగము-చాగము, తెగువ
కార్యము-కారియము, కర్జము
మర్యాద-మరియాద, మేర
ఆర్యుఁడు-అయ్య, అజ్జ

సత్యము-సత్తెము, సత్తు
ముక్తాశబ్దము - ముత్తియము, ముత్తెము, ముత్యము
అమావాస్య-అమవస, అమాస
పుష్పము-పూ, పూవు, పువ్వు, పువు
ద్వీపము-దీవి, దీబ
విద్య-విద్దె, విజ్జ
శయ్య-సజ్జ, సెజ్జ
ఈర్ష్య-ఈరసము, ఈసు
అగ్ని-అగ్గి-అగని
వక్రము-వంక, వంకర
మృగము-మెకము, మెగము
ముఖము-మొకము, మొగము, మోము
కాలము-కారు, కరి
గ్రహము-గదము, గాము
పీటికాశబ్దము-పీడెము, విడియము, పీడ్యము, విడెము
స్థూలము-తోరము, దొడ్డు
పీఠము-పీట, పీఠి, పిడి
వృద్ధశబ్దము-వృద్ధు, పెద్ద
గృధ్రము-గెద్ద, గ్రద్ద
గృహము-గీవము, గీము
అంబ-అమ్మ, అవ్వ
స్థలము-తావు, చోటు
ఏకశబ్దము-ఒక, ఒక్క, ఒక్కఁడు, ఒకు్క, ఒక్కండు
ముకుళము-మొగడ, మొగ్గ
శిరీషము-సిరిసము, దిరిసిన
గుచ్ఛము-గుత్తి, కుచ్చు, కుంచ
పేటి-పెట్టె-పేఁడె
దృఢము-దిటము, దిట్టము, దిట్ట
చేష్ట-చిట్టకము, చెయ్వము, చైది
కరము-కై, కయి, కేలు
కుధ్రము-కొండ, గట్టు
ప్రౌఢ-ప్రోఢ, ప్రోఁడ
బీజము-గింజ
హృదయము-ఎద, డెందము
ఉష్ణము-వెట్ట, వెచ్చ
శ్యామ-చామ, చాన

(3) తకారమునకు యకారము:—

రాత్రి-రేయి
వక్త్రము-వాయి
గృంజనము-గంజాయి

(4) క్రారలకు:—

తంతువు-త్రాడు
కబరి-కొ్రమ్ముడి
ఇటువంటివే పైశాచికరూపములు.

గద్యము. ఇది శ్రీమదశేషమనీషిహృదయంగమమృదుపదనీరంధ్రశుద్ధాంధ్రరామాయణఘటనావైదుషీధురంధ రాడిదము బాలభాస్కరకవితనూభవ సరసకవితావైభవ సౌజన్యనిధాన సూరయాభిధాన ప్రణీతంబైన కవిసంశయవిచ్ఛేదన మను లక్షణమునందు సర్వంబును తృతీయతరంగము.

సం పూ ర్ణ ము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1925.